నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 07, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు




# జవహర్ జానపహాడ్ ఎత్తిపోతల పథకానికి పరిపాలన అనుమతి

సవరించిన అంచనాలు ఆమోదం

1,44,580 ఎకరాల ఆయకట్టుకు అందనున్న సాగునీరు

సాకారం కానున్న నియోజకవర్గ రైతన్న కల

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

2లో...



# హోరెత్తుతున్న... ప్రచారం

పరుగులు పెడుతున్న ప్రచార రథాలు

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1,617 మంది అభ్యర్థుల ప్రచారం

వీధుల్లో మైకుల మోత

ఈనెల 8న సూర్యాపేట, నల్లగొండలో పర్యటించిన పవన్ కళ్యాణ్

ఎన్నికలతో ఉపాధి, ఆదాయం వస్తున్న వైనం

కోఆర్డినేటర్లను నియమించిన కాంగ్రెస్

## మేని ఫెస్టోలతో ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థులు




ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార సమయం గడువు దగ్గర పడుతుండడంతో వివిధ రాజకీయ పక్షాల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మున్సిపాలిటీల పరిధిలో ప్రచార రథాలు పరుగులు తీస్తున్నాయి. మైకుల మోత మోగుతుంది. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారాలు కొనసాగుతున్నాయి. కార్నర్ సమావేశాలు, రోడ్ షోలు, ర్యాలీలు, సభలు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుస్తున్నారు. ఈనెల 9న సాయంత్రం ఐదు గంటలకు ప్రచారపర్వం ముగియనుంది. ఈ క్రమంలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

2 లో..

# వ్యూహాలకు.. పదును

మున్సిపల్ పోరులో వేడెక్కుతున్న రాజకీయ ఎత్తుకు పై ఎత్తులు..

అభ్యర్థుల్లో గెలుపు భయం పెంచుతున్న బీఆర్ఎస్

ఒక్కో మున్సిపాలిటీలో ఒక్కో రాజకీయం!

మారుతున్న సమీకరణాలతో అయోమయంలో ఓటర్లు

ఎమ్మెల్యేలు, ఎంపీలు ఫుల్ ఫోర్స్!

ఫీల్డ్‌లోకి దిగిన కీలక నేతలు

మున్సిపల్ పీఠాలపై హస్తం గురి!

పట్టు కోసం బీఆర్ఎస్ తీవ్ర యత్నం

ఆలేరు,మోత్కూరు,భువనగిరిఫలితాల్ని తేల్చే త్రిముఖ పోరు

భువనగిరిలో రాజకీయ వింత!

ఒకే వార్డులో బీజేపీ,బీఆర్ఎస్ ,కాంగ్రెస్ కలిసిన ప్రచారం

ప్రచారానికి కౌంట్‌డౌన్ స్టార్ట్!



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:

2 లో..



# ఎన్నికలు నిర్వహించేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 6 : మున్సిపల్ ఎన్నిక లలో ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయ కుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని రాష్ట్ర డి ఐ జి మహేష్ భగవత్ లతో కలిసి హైదరాబాద్ నుండి మున్సిపల్ ఎన్నికల పై ఉమ్మడి నల్గొండ, నిజామాబాద్ జనరల్ అబ్జర్వర్లు, కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

16వ పేజీలో..

# ఏదో ఒక కార్డు గుర్తింపుగా చూపించిఓటు హక్కు వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్



నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త ఫిబ్రవరి 6

ఈ నెల 11న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, జిల్లాలోని మున్సిపాలిటీలకు జరిగనున్న మునిసిపల్ ఎన్నికల పోలింగ్ లో ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకొనేందుకు ఎన్నికల సంఘం అనుమతించిన 18 గుర్తింపు కార్డులలో ఏదో ఒక

16వ పేజీలో..

# హోరెత్తుతున్న ప్రచారం

## మొదటి పేజీ తరువాయి..

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్లగొండ కార్పొరేషన్, 17 మున్సిపాలిటీల పరిధిలో 48 డివిజన్లు, 359 వార్డుల్లోని ఏకగ్రీవమైన వార్డులు పోను మిగిలిన అన్ని స్థానాలకు పోటీ పడుతున్న 1617 మంది అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారాలతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. నల్లగొండ జిల్లాలో ఏడు మున్సిపాలిటీలలో 162 వార్డులలో 649 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో 141 వార్డులలో 615 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆర్ మున్సిపాలిటీలలో 102 వార్డులలో 353 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరంతా ప్రచార పర్వాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వీధుల్లో ప్రచార రథాలు పరుగులు తీస్తున్నాయి. మైకుల మోత మోగుతుంది. పాటలతో, నినాదాలతో వీధుల్లో ప్రచార సందడి కొనసాగుతుంది. వార్డులలో ఎన్నికల కార్యాలయాలను ప్రారంభించగా అక్కడ నుంచి ప్రతిరోజు ప్రచారాన్ని ప్రారంభిస్తున్నారు. నమూనా బ్యాలెట్ పత్రాలతో ర్యాలీ నిర్వహిస్తూ ఓటర్లను కలుస్తూ ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో పాల్గొంటున్న వారికి భోజనాలు ఏర్పాటు కు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసుకున్నారు. ఆయా పార్టీల అభ్యర్థులు కమిటీలను ఏర్పాటు చేసి ప్రచార షెడ్యూల్, ప్రచారంలో పాల్గొన్న వారికి భోజనాలు ఏర్పాటు తదితర అంశాల బాధ్యతలను చేపట్టారు. వివిధ పార్టీల ప్రధాన నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు కార్నర్ సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, భారత రాష్ట్ర సమితి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, బిజెపి ప్రధాన నాయకులు, ఆయా పార్టీల జిల్లా అధ్యక్షులు రోడ్ షో, కార్నర్ సమావేశాల్లో పాల్గొని ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అధికార పార్టీ అభ్యర్థులు ప్రచారం చేస్తుండగా కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను బిజెపి, భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రచారం చేస్తున్నారు. మిర్యాలగూడలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ నాయకులు ప్రచార జోరు పెంచారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్ని వార్డుల్లో ప్రచారం చేస్తూ ఓటర్ల మద్దతు కూడగడుతున్నారు. సూర్యాపేట జిల్లాలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రచార కార్యక్రమాల నిర్వహణ విషయమై అభ్యర్థులకు, పార్టీ శ్రేణులకు సమావేశాలు నిర్వహించి సూచనలు చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రోడ్ షోలో, కార్నర్ సమావేశాల్లో పాల్గొంటూ కాంగ్రెస్ అభివృద్ధిని గుర్తించి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరుతున్నారు. ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తున్నారు. ఈనెల 8న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నల్లగొండ, సూర్యాపేట జిల్లాలలో బహిరంగ సభ, రోడ్ షోలో పాల్గొంటారని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున పవన్ కళ్యాణ్ ప్రచారం చేయనున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు కూడా ఈ సభలకు హాజరుకానున్నారు. ఇప్పటికే మహారాష్ట్ర ఐటీ సాంస్కృతిక శాఖ మంత్రి ఆశిష్ శైలార్ స్టార్ క్యాంపెయిన్ గా చౌటుప్పల్, చిట్యాల, నల్లగొండ లో నిర్వహించిన కార్యకర్తల ఎన్నికల సమీక్ష సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పలుచోట్ల భారత రాష్ట్ర సమితితో వామ పక్షాలు జతకట్టి ప్రచారం చేస్తున్నాయి. ప్రచార జోరు పెరగడంతో పలువురికి ఉపాధి అవకాశాలు కలిగాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పట్టణాలలో అధిక సంఖ్యలో ఫ్లెక్సీల దుకాణాలు ఉన్నాయి. ప్రచారం ఫ్లెక్సీలు డోర్ స్టిక్కర్లు కరపత్రాలు అవసరం కావడంతో సదరు దుకాణదారులకు గిరాకీ పెరిగి ఉపాధి కలుగుతుంది. పార్టీ గుర్తులతో ఉండిన జెండాలను తయారు చేయిస్తున్నారు. దీంతో వ్యాపారము పెద్ద మొత్తంలో కొనసాగుతూ ఉపాధి కలుగుతుంది. డీజే సిస్టం సౌండ్ ను ఏర్పాటు చేయడంతో వారికి కూడా ఉపాధి కలుగుతుంది. ఆటో రిక్షా కార్మికులకు, ప్రచారానికి వచ్చిన మహిళలు, పురుషులకు కూడా ప్రయోజనం కలుగుతుంది. బిర్యానీ కేంద్రాలు భోజనాలకు వచ్చే వివిధ పార్టీల కార్యకర్తలతో కళకళలాడుతున్నాయి. ముందుగా ఆర్డర్ ఇస్తే తయారుచేసి పంపుతున్నారు. దీంతో బిర్యాని ధరలు కూడా పెరిగాయి. అయినప్పటికీ ఎన్నికల సమయం కావడంతో వెనకాడడం లేదు. రోజువారీగా పెద్ద మొత్తంలో బిర్యానీ ప్యాకెట్లు ఆర్డర్ ఇస్తుండడంతో వ్యాపారము పెద్ద ఎత్తున కొనసాగుతూ ఉపాధి కలుగుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను కూడా సిద్ధం చేశారు. పోలింగ్కు 766 కేంద్రాలు గుర్తించారు. బ్యాలెట్ పెట్టెల బాధ్యత, రవాణా, సామాగ్రి ముద్రణ, పర్యవేక్షణ విభాగం, శిక్షణ ఏర్పాట్లు, ఖాతా నిర్వహణ, ప్రవర్తన నియమావళి, ఫిర్యాదులు చేర్చుట, నివేదికలను అందజేయడం తదితర బాధ్యతలను పలు విభాగాలకు అప్పగించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆయా విభాగాలకు అధికారులను నియమించారు. ప్రతి విభాగానికి నోడల్ అధికారిని నియమించగా వీరంతా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ల పర్యవేక్షణలో పనిచేయాల్సి ఉంటుంది. సదరు విభాగాల అధికారులకు కలెక్టర్లు ఎన్నికల నిర్వహణకు సంబంధించి సూచనలు ఇచ్చారు. నామినేషన్ల స్వీకరణ మొదలుకొని కౌంటింగ్ పూర్తయ్యేం తవరకు నిర్వహించాల్సి న నియమ నిబంధనలను తెలియజేశారు. ఇది ఇలా ఉండగా పట్టణాలలో ప్రచార జోష్ పెరిగింది. క్యాంపు కార్యాలయాలను ఏర్పాటు చేశారు. ప్రచార పర్యవేక్షణకు ఇన్చార్జిలను నియమిం చారు. వివిధ పార్టీల అభ్యర్థులు మేనిఫెస్టోలను రూపొందించుకొని ప్రచారంలోకి దిగారు. ప్రచారాలకు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతూ విమర్శనాస్త్రాలను సంధిస్తున్నారు. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీల నాయకులు అధికార పక్షంపై విరుచుకుపడుతున్నారు. ఇది ఇలా ఉండగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులో భాగంగా సమన్వయం సాధించేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కోఆర్డినేటర్లను నియమించింది. ఈ మేరకు వివరాలను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ గా ఎం ఆర్ జి వినోద్ రెడ్డి, చండూరు మున్సిపాలిటీ కి మహిపాల్ రెడ్డి, హాలియాకు నాగ సీతారాములు, దేవరకొండకు కొట్నాల తిరుపతి, మిర్యాలగూడకు కుందూరు రఘువీర్ రెడ్డి, పొట్ల నాగేశ్వరరావు, నందికొండకు మద్ది శ్రీనివాస్ రెడ్డి, హుజూర్నగర్ కు నూతి శ్రీకాంత్ గౌడ్, నేరేడుచర్లకు ముత్తినేని వీరయ్య, కోదాడకు ఈ. సుబ్బారావు, సూర్యాపేటకు వినయ్ రెడ్డి, భువనగిరికి పరమేశ్వర్ రెడ్డి, చౌటుప్పల్ కు శ్రీనివాసరావు, పోచంపల్లికి కే శ్రీకాంత్ యాదవ్, తిరుమలగిరి కి రవళి రెడ్డి, మోత్కూరుకు బొజ్జ సంధ్యారెడ్డి, ఆలేరుకు శశికళ యాదవ రెడ్డి, యాదగిరిగుట్టకు ఎం సత్యనారాయణ గౌడ్, చిట్యాలకు గౌరీ సతీష్ ను కోఆర్డినేటర్లుగా నియమించారు. ఒకవైపు పార్టీల ప్రచారం ముమ్మరం కాగా మరోవైపు ఎన్నికల యంత్రాంగం పోలింగ్ నిర్వహణలో నిమగ్నమయ్యారు.

# వ్యూహాలకు పదును..

## మొదటి పేజీ తరువాయి..

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో రాజకీయ వేడి తీవ్రంగా పెరిగింది. పార్టీలు వ్యూహాలకు మరింత పదును పెట్టి ఎత్తుకు పై ఎత్తులు వేస్తుండటంతో అభ్యర్థుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా బీఆర్ఎస్ అనుసరిస్తున్న వ్యూహాలు ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులకు ఆందోళన కలిగిస్తున్నాయి.జిల్లాలోని ఒక్కో మున్సిపాలిటీలో ఒక్కో విధమైన రాజకీయ సమీకరణాలు కనిపిస్తున్నాయి. ఎక్కడో నేరుగా పోటీ ఉండగా, మరికొన్ని చోట్ల అంతర్గత విభేదాలు, కూటమి రాజకీయాలు ప్రచారాన్ని ప్రభావితం చేస్తున్నాయి. అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు స్వయంగా రంగంలోకి దిగడంతో ప్రచారం మరింత ఉత్కంఠగా మారింది.మున్సిపల్ పీఠాలపై పట్టు సాధించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచగా, అధికార బీఆర్ఎస్ తన బలాన్ని నిలుపుకునేందుకు అన్ని మార్గాలను వినియోగిస్తోంది. ఈ క్రమంలో జిల్లా రాజకీయాల్లో కీలకంగా మారిన ఆలేరు, మోత్కూరు, భువనగిరి మున్సిపాలిటీలపై అన్ని పార్టీలఈ దృష్టి కేంద్రీకృతమైంది. భువనగిరి మున్సిపాలిటీలోని ఒక వార్డులో చోటుచేసుకుంటున్న విచిత్ర ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అక్కడ బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఉమ్మడిగా ప్రచారం నిర్వహించడంపై ఓటర్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వ్యక్తిగత సమీకరణాలు, స్థానిక ప్రయోజనాలే ఇందుకు కారణమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికే ప్రచారానికి కేవలం నాలుగు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో పార్టీలు ఇంటింటి ప్రచారం, చిన్న సమావేశాలు, వాహన ర్యాలీలపై దృష్టి సారించాయి. చివరి క్షణంలో జరిగే రాజకీయ మార్పులు ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.మొత్తంగా జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా మారగా, తుది ఫలితాలు ఎవరి వ్యూహాలు ఫలిస్తాయో తేల్చనున్నాయి.

### బీఆర్ఎస్‌లో అంతర్గత అలజడి...

జిల్లాలో గతంలో బలమైన పట్టు ఉన్న బీఆర్ఎస్ ఈసారి అనూహ్య సవాళ్లను ఎదుర్కొంటోంది. టికెట్లు దక్కని ఆశావాహుల అసంతృప్తి, తిరుగుబాటు అభ్యర్థులు రంగంలోకి దిగడం పార్టీకి తలనొప్పిగా మారింది. కొన్ని మున్సిపాలిటీల్లో అధికార యంత్రాంగంపై ఆధారపడుతూ పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం జరుగుతుండగా, మరికొన్ని చోట్ల డ్యామేజ్ కంట్రోల్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గెలుపుపై అనిశ్చితి పెరగడంతో జిల్లా స్థాయి నాయకత్వం నేరుగా ఫీల్డ్‌లోకి దిగింది. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను, కొన్ని మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత కుమ్ములాటలను సొమ్ము చేసుకునే ప్రయత్నంలో బీఆర్ఎస్ చాకచక్యంగా పావులు కదుపుతున్నట్లు కనిపిస్తుంది. ఆలేరు, మోత్కూరు ,భువనగిరి మున్సిపాలిటీల ఫలితాలు మాత్రం నేతలకు చుక్కలు చూపించే వాతావరణ మాత్రం కనిపిస్తుంది.

### కాంగ్రెస్‌కు కలిసొస్తున్న పరిస్థితులా?

ప్రభుత్వంలో ఉన్న పార్టీగా కాంగ్రెస్ జిల్లాలో అవకా శాలు మెరుగుపడుతున్నాయన్న అంచనాలు వినిపి స్తున్నాయి. అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమీకర ణాలకు ప్రాధాన్యం ఇచ్చిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై వ్యతిరేక ఓటును సమీకరించాలన్న వ్యూహంతో ముందు కెళ్తోంది. జిల్లా కేంద్రం భువనగిరితో పాటు ఆలేరు, మోత్కూరు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ శ్రేణులు ఆత్మ విశ్వాసంతో ప్రచారం సాగిస్తున్నాయి. ముఖ్యంగా యువత, ఉద్యోగులు, మహిళా ఓటర్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టడం కనిపిస్తోంది.

### బీజేపీ వ్యూహాత్మక కదలికలు...

సంఖ్యాబలం తక్కువగా ఉన్నా, బీజేపీ కొన్ని వార్డుల్లో కింగ్‌మేకర్ పాత్ర పోషించే అవకాశం ఉందన్న చర్చలు సాగుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై వ్యతిరేకత ఉన్న చోట్ల బీజేపీకి ఓట్లు చీలే అవకాశం ఉండటంతో త్రిముఖ పోరు ఉత్కంఠను పెంచుతోంది. భువనగిరిలో ఒకే వార్డులో మూడు పార్టీల నేతలు కలసి ప్రచారం చేయడం వెనుక కూడా లోతైన రాజకీయ లెక్కలున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### కీలక మున్సిపాలిటీల ఫలితాలపై ఫోకస్...

జిల్లాలోని ఆలేరు, మోత్కూరు, భువనగిరి మున్సిపాలిటీల ఫలితాలే మొత్తం జిల్లాలో రాజకీయ దిశను నిర్ణయించనున్నాయన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఈ మున్సిపాలిటీల్లో ఎవరు ఆధిపత్యం సాధిస్తే, భవిష్యత్‌లో జిల్లా రాజకీయాల్లో ఆ పార్టీకి పైచేయి లభించే అవకాశముంది. ఓటర్లలో అయో మయం...పార్టీల మధ్య స్పష్టమైన తేడా కనిపించకపోవడం, స్థానిక నేతల వ్యక్తిగత రాజకీయాలు ముం దుకు రావడంతో ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. అభివృద్ధి, పాలన కంటే వ్యక్తిగత లెక్కలే ఎన్నికలను ప్రభావితం చేస్తున్నాయన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

### చివరి నాలుగు రోజులు కీలకం...

ఇక మిగిలిన నాలుగు రోజుల్లో రోడ్ షోలు, బహిరంగ సభలు, రాత్రి సమావేశాలు పెరిగే అవకాశముంది. స్టార్ ప్రచారకుల పర్యటనలు, చివరి నిమిషం పొత్తులు, వ్యూహాలే ఫలితాలను తారుమారు చేసే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తానికి యాదాద్రి భువనగిరి జిల్లా మున్సిపల్ ఎన్నికలు కేవలం స్థానిక పాలనకే కాదు,రాబోయే రోజుల్లో జిల్లా రాజకీయాలకు దిశానిర్దేశం చేసే కీలక మలుపుగా మారనున్నాయి.

# జవహర్ జానపహాడ్ ఎత్తిపోతల పథకానికి పరిపాలన అనుమతి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని పాలకీడు మండలం జానపహాడ్ గ్రామంలోని జానపహాడ్ లో జవహర్ జానపహాడ్ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు అయ్యాయని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.జానపహాడ్ ఎత్తిపోతల పథకంతో పాటు ఆర్9,ఎన్.ఎస్.ఎల్.బి.సి,హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గాల పరిధిలోకి వచ్చే ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పునరుద్ధరణ పనులకు కుడా అనుమతులు మంజూరు అయ్యాయని ఆయన పేర్కొన్నారు.వీటన్నింటి నిర్మాణాలకు గాను నీటిపారుదల శాఖా సవరించిన అంచనాలకు ఈ నెల 4 న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జీ ఓ విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు.ఈ మేరకు శుక్రవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారికంగా విడుదల చేశారు.ఐదు ప్రాజెక్టల నిర్మాణానికి గాను గతంలో 447 కోట్లతో ప్రణాళికలు రూపొందించగా కాలక్రమంలో పెరిగిన ఆయకట్టుకు అనుగుణంగా ఆ మొత్తం 628.78 కోట్లకు పెరిగిందని ఆయన తెలిపారు.ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే 1,44,580 ఎకరాలకు సమృద్ధిగా సాగు నీరు లభిస్తుందన్నారు.నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది మొదలు సాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించి అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించి రూపొందించిన ప్రాజెక్టులకు పరిపాలనా అనుమతులు లభించడం సంతృప్తినిచ్చిందని ఆయన చెప్పారు.నియోజకవర్గ రైతాంగం కల సాకారం చెయ్యాలి అన్నదే నా పరితపన అని అందుకు తగ్గట్టుగానే పురోగతి సాధించడం ఆనందదాయకంగా ఉందన్నారు.వాస్తవానికి 173 కోట్ల అంచనాతో 5,650 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించబడిన జవహర్ జానపహాడ్ ఎత్తిపోతల పథకానికి 2022 లో ప్రణాళికలు రూపొందించమని అయితే ఆయకట్టును 10,000 ఎకరాలకు విస్తరించాలన్న ప్రతిపాదనలు ముందుకు రావడంతో రైతాంగం ఆకాంక్షమేరకు 173 కోట్ల అంచనా వ్యయాన్ని 292.98 కోట్లకు పెంచాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ఆ పెరిగిన మొత్తానికి ఆమోదం తెలుపుతూ ఈ నెల 4 న రాష్ట్ర ప్రభుత్వం జీ.ఓ విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు.మొదలు అనుకున్నట్లుగా జానపహాడ్ బ్రాంచ్ కెనాల్ 19.90 కిలోమీటర్ వద్ద నీటిని ఎత్తిపోతల ద్వారా టెయిల్ ఎండ్ ప్రాంతాల్లో సాగునీటి కొరతతో ఇబ్బంది పడుతున్న జానపహాఫ్, ఆలింగాపురం, బొత్తాలపాలెం,కోమతికుంట,గుండ్లపహాడ్,గుండెబోయినగూడెం ,మిగడంపాడు తండా,చెరువు తండా,రాజిహ్వాపురం గ్రామాలకు చెందిన 5,650 ఎకరాలకు సాగు నీరు అందడంతో పాటు ఆరు చిన్ననీటి పారుదల ట్యాన్క్ లకు ప్రయోజనం జరిగేదని ఆయన వివరించారు.అయితే రైతాంగంనుండి వస్తున్న అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని అదనంగా మరో 4,350 ఎకరాలు కలిపి మొత్తం పదివేల ఎకరాలకు ఈ ఎత్తిపోతల పథకం విస్తరించడంతో అంచనాలను సవరించాల్సి వచ్చిందన్నారు.అదనంగా పెరిగిన 4,350 ఎకరాల ఆయకట్టు పరిధిలో యెల్లాపురం, సజ్జాపురం,పాలకీడు,నాగిరెడ్డి గూడెం,హనుమయ్యాగూడెంలతో పాటు గుడుకుంట్లపాలం లు ఉన్నాయి.వీటితో పాటు మరో 3 చిన్నతరహా నీటిపారుదల ట్యాన్క్ లకు లబ్ది చేకూరనుందని ఆయన తెలిపారు.ఇప్పటికే పంప్ హౌజ్ నిర్మాణంతో పాటు ఫ్రెషర్ మెయిన్ లేవుట్ పనులు వేగవంతంగా కోనసాగుతున్నాయని 2026 ఖరీఫ్ నాటికి పూర్తి చేసేందుకు గాను యుద్ధప్రాతిపదికన పనులు సాగుతున్నాయన్నారు. జవహర్ జానపహాడ్ ఎత్తిపోతల పథకంతో పాటె పాలనపరమైన అనుమతులు పొందిన ఎన్.ఎస్.పి ఎడమ ప్రధాన కాలువ పై ప్రతిపాదించిన ఆర్9 ఎత్తిపోతల పథకం ద్వారా ప్రస్తుతం 1500 ఎకరాలు ఉండగా అదనంగా మరో 800 ఎకరాల ఆయకట్టును కలిపి మొత్తం 2300 ఎకరాల సాగునీరు అందించేందుకుగాను అనుమతులు పొందినట్లు తెలిపారు. దీని ద్వారా కోదాడ నియోజకవర్గ పరిధిలోని బరఖాత్ గూడెం,కృష్ణానగర్,ఆకుపాముల లతో పాటు రామాపురం,ఇకేపెట్ తండా గ్రామాల రైతాంగానికి సమృద్ధిగా సాగునీరు లభిస్తుందన్నారు.హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గల పరిధిలోని 1,08,000 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించ బడిన ముక్త్యాల బ్రాంచ్ ను పునరుద్ధరించడంతో పాటు ఆధునీకరణ చేసేందుకు గాను 222.22 కోట్లకు ప్రభుత్వం ఆమోదించిందని ఆయన తెలిపారు.వీటితో పాటు ఎన్.ఎస్.ఎల్.బి సి మెయిన్ కెనాల్ 70.560 నుండి 115.400 కిలోమీటర్ వరకు చేపట్టిన లైనింగ్ తో పాటు ఇతర పునరుద్ధరణ పనులకు 29.02 కోట్లు,హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలో 32,280 ఎకరాలకు ప్రయోజనం చేకూర్చనున్న జానపహాడ్ బ్రాంచ్ కెనాల్ లో మిగిలి పోయిన సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులకు గాను 53.68 కోట్లకు అనుమతులు లభించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం

**హుజూర్ నగర్ క్రైమ్, ఫిబ్రవరి06, ప్రభాతవార్త:**







షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం అయిన ఘటన హుజూర్ నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. బాదితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జిట్టబోయిన చిన్న వెంకన్న వ్యవసాయ కూలీగా పని చేస్తూ గ్రామంలో పూరింట్లో నివసిస్తున్నాడు. ఈ క్రమంలో గాడ నిద్రలో ఉండగా గదిలోకి మంటలు, పొగ కమ్ముకురావడంతో ఊపిరాడక పోవడంతో నిద్ర లేచిన వెంకన్న తన భార్య కూతురు ను బయటకు గదిలోంచి నుంచి బయటికి తీసుకు పోయి ప్రాణాలు దక్కించుకున్నారు. షార్ట్ సర్క్యూట్ తో ఇంటికి నిప్పు అంటుకున్నదని గుర్తించిన వెంకన్న కుటుంబ సభ్యుల కేకలు వేయడంతో అక్కడికి చేరుకున్న స్థానికులు మంటలు అర్పే ప్రయత్నం చేస్తూనే అగ్నిమాపక వాహనానికి సమాచారమిచ్చారు. ఫైర్ ఇంజన్ వచ్చే లోపే పూరిల్లు, ఇంటి సామగ్రి పూర్తిగా దగ్దమైంది. ఈ ప్రమాదంలో ఇల్లు కట్టుకోవడానికని అప్పుతెచ్చి బీరువాలో ఉంచిన లక్ష 80 వేల రూపాయలతో పాటు 3 తులాల బంగారం, 17 తులాల వెండి వస్తువులు, ముగ్గురు పిల్లల ఇంటర్ , నర్సింగ్ , డిగ్రీ సర్టిఫికెట్ లు, వంట సామగ్రి ,వస్తువులు ,బట్టలు ,ఎలక్ట్రిక్ ఉపకరణాలు పూర్తిగా కాలిపోవడంతో సుమారు 10 లక్షల రూపాయలు నష్టం వాటిల్లునట్లు బాదితులు తెలిపారు . అగ్ని ప్రమాదంతో వ్యవసాయ కూలీల మైన తాము రోడ్డున పడ్డామని తమను ప్రభుత్వ ము ఆదుకోవాలని బాధితులు కోరారు.

# బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే రూ 5 లక్షల జరిమానా

## కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి



**హుజూర్ నగర్ క్రైమ్, ఫిబ్రవరి౦6, ప్రభాతవార్త:** హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలో ని బైండోవర్ అయిన పాత నేరస్థులు నిబంధనలు ఉల్లంఘిస్తే రూ 5 లక్షల జరిమానా తో పాటు కఠినమైన చర్యలు తీసుకొనున్నట్లు కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. గతంలో పట్టణంలో సమస్యలు సృష్టించేవారికి శుక్రవారం పోలీసు స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ ఇచ్చారు . ఈ సంధర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పట్టణంలోని సమస్యలు సృష్టించే 85 మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహ



కరించాలని కోరారు. పౌరులు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలన్నారు. బైండోవర్ నిబంధనలకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని నిబంధనలు ఉల్లంఘిస్తే 5 లక్షల వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బైండోవర్ అనేది కేసు కాదని వ్యక్తిగత సత్ప్రవర్తన కలిగి ఉంటామని రాసి ఇచ్చే హామీ పత్రమని డిఎస్పీ వివరించారు. అనవసరంగా గొడవల కు పోతే పిడి యాక్ట్ కేసులు నమోదుచేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ మోహన్ బాబు, హెడ్ కానిస్టేబుల్ రాములు నాయక్, బి వెంకటేశ్వర్లు. సత్య నారాయణ, పాపారావు ,రవీందర్ ,గురవయ్య. విజయ్ లు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇచ్చి సెల్ ఫోన్ దొంగతనం

## కేసు ఛేదించి, దొంగలను పట్టుకున్న పోలీసులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 06**

లిఫ్ట్ ఇచ్చి ఇబ్బందుల పాలై కత్తిపోటుకు గురైన ఘటన జరిగి రెండు రోజుల కాకముందే, ప్రజలు మరువకముందే మరో ఘటన నార్కట్పల్లి మండలంలో చోటు చేసుకుంది. అప్పుడు లిఫ్ట్ అడిగింది దోపిడీకి ఎత్నించగా ఇప్పుడు లిఫ్ట్ ఇచ్చి దొంగతనానికి పాల్పడ్డారు. కానీ తమ దర్యాప్తుతో దొంగలను వెంటనే గుర్తించిన నార్కట్పల్లి పోలీసులు కేసును చేదించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల మూడున ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సునీల్ తివారి తన యొక్క లారీలో వెలిమినేడు గ్రామం నుండి ఐరన్ లోడు వేసుకొని నార్కట్పల్లిలోని యూ ఎస్ టి పి ఎల్ కంపెనీ వద్దకు వచ్చి అన్లోడ్ కోసం లారీ ఆపి, అన్లోడ్ అయ్యేలోగా వంట చేసుకొనుటకు సరుకులు తెచ్చుకోవడానికి ఏపీ లింగోటం గ్రామ శివారులోని కిరాణా షాపు వద్దకు వెళుతుండగా, మార్గ మధ్యలో మధ్యాహ్నం 1:30 నిమిషాల సమయం లో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు నెంబర్ ప్లేట్ లేని స్కూటీపై వచ్చి లారీ డ్రైవర్ ని వారి యొక్క స్కూటీపై లిఫ్ట్ ఎక్కించుకొని ఏపీ లింగోటం గ్రామ శివారులోని శ్రీనివాస టౌన్షిప్ దగ్గరికి తీసుకువెళ్లారు. ఇద్దరు వ్యక్తులు ఇనుప రాడ్డు తో లారీ డ్రైవర్ ను చంపుతామని బెదిరించి అతని వద్ద ఉన్న సెల్ ఫోన్ను తీసుకుని స్కూటీ పై వెళ్ళి పోయారు. దోపిడీకి పాల్పడిన వారి ఇరువురుపై నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ నందు లారీ డ్రైవర్ ఫిర్యాదు చేయగా నార్కట్పల్లి ఎస్సై పి. విష్ణుమూర్తి కేసు నమోదు చేసే దర్యాప్తు ప్రారంభించారు. నేరస్థులైన మాద యడవల్లి గ్రామానికి చెందిన లింగస్వామిని, నార్కట్ పల్లి గ్రామానికి చెందిన ఎస్కే ఉమర్ ని శుక్రవారం అరెస్టు చేసి వారు బెదిరించి తీసుకుని వెళ్లిన సెల్ ఫోను వారి నుండి స్వాధీన పరచుకుని నేరస్తులు ఇద్దరిని జైలుకు తరలించారు. కేసును చేదించి బాధితునికి తన సెల్ ఫోన్ అప్పగించిన పోలీసులను అభినందించారు. ఇటీవలి జరుగుతున్న ఘటనలతో భయభ్రాంతులకు గురైన ప్రజలకు కొంతమేర సాంత్వన కలిగిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# హిందూ ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 06** మన అస్తిత్వాన్ని ప్రశ్నించే విధంగా మారుతున్న పరిస్థితులలో హిందూ ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని హిందూ ధర్మ రక్ష వ్యవస్థాపకులు చీకోటి ప్రవీణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి వెళుతూ నార్కెట్పల్లి లో ఆగిన ఆయనకు మండల,పట్టణ ఆర్యవైశ్య నాయకులు ఘన స్వాగతం పలికారు. శాలువాలతో సన్మానించి హిందూ ధర్మ రక్షకు ఆయన చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో మండల పట్టణ ఆర్యవైశ్య నాయకులు ఇడుకుళ్ళ బిక్షమయ్య, బిళ్ళ కంటి శ్రీకాంత్, భాశెట్టి శ్రీనివాస్, పసునూరి సంపత్, ఇడుకుళ్ళ సంపత్, చల్ల సతీష్, బండారు రాంబాబు, అర్ధం ఫణి, గర్రె వెంకన్న, నలగొండ శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త** మున్సిపాలిటీలోని ఆరో వార్డుకు చెందిన రంగ లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. లక్ష్మయ్య మృతదేహంపై ఎంఎల్ఏ వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, పందిరి రమేష్, వేలుపల్లి శంకరయ్య తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**హుజూర్ నగర్ క్రైమ్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:**



హుజూర్ నగర్ పట్టణ పరిధిలో మేళ్లచేరువు బైపాస్ రోడ్ లోని ఎన్ఎస్పి కెనాల్ గోవిందాపురం బ్రిడ్జి సమీపంలో శుక్రవారం గుర్తు తెలియని వృద్దుడి మృతదేహం కొట్టుకు రావడం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని గుర్తించేందుకు ఎటువంటి ఆధారాలు లభించక పోవడంతో ఏరియా ఆసుపత్రి లోని మార్చురీ లో బద్రపర్చినట్లు ఎస్ ఐ బండి మోహన్ బాబు తెలిపారు. మృతుడికి సుమారు 60 నుంచి 65 సంవత్సరాలు ఉంటుందని లైట్ నావి బ్లూ కలర్ ప్యాంటు షర్టు ధరించి ఉన్నాడన్నారు. ఫోటో లోని మృతదేహన్ని గుర్తుపట్టినవారు 8712686051 ని సంప్రదించాలని ఎస్ ఐ బండి మోహన్ బాబు సూచించారు.

# పేకాట సావరంపై దాడి, ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

**తుర్కపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ శివారులోని ఖాళీ స్థలంలో పేకాట స్థావరంపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై తగ్గియోద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామ శివారులో గల పేకాట స్థావరంపై దాడి చేసి ముగ్గురు నిందితులు పెంజెర్ల రాజేందర్, దేవరి వేణు రాజ్, కోరంపల్లి సతీష్ లను అదుపులోకి అదుపులోకి తీసుకున్నట్లు, మరి కొంతమంది వ్యక్తులు పారిపోయినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 2,07,000 రూపాయల నగదు, మూడు కార్లు, రెండు సెట్ల పేకా ముక్కలు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. వాసాలమర్రి గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రదేశంలో పేకాట ఆర్గనైజ్ చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పేకాట సావరం పై దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు ఎవరైనా పేకాట ఆడిన ఆర్గనైజ్ చేసిన చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# పరీక్ష వాయిదా వేయాలని వినతి పత్రం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 06**



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఈనెల 10వ తేది నుంచి నిర్వహించ నున్న మొదటి సెమిస్టర్ పరీక్షలను నెల రోజుల పాటు వాయిదా వేయాలని కోరుతూ యూనివర్సిటీ కంట్రో లర్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్ డా. ఉపేందర్ కు బిఆర్ఎస్వి అధ్యక్షులు వాడపల్లి నవీన్ విద్యార్థుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం సమర్పించారు. ఈ సందర్భంగా వాడపల్లి నవీన్ మాట్లాడుతూ ఈనెల 8, 9 తేదీలలో సి.టెట్ పరీక్షలు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీకి సంబంధించిన ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వచ్చే విద్యార్థులు ప్రయాణం, హాజరు విషయంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని తెలిపారు. అదేవిధంగా కొన్ని కోర్సుల సిలబస్ కూడా పూర్తిస్థాయిలో పూర్తికాలేదని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ప్రయోజనార్థం మొదటి సెమిస్టర్ పరీక్షలను కనీసం ఒక నెల రోజుల పాటు వాయిదా వేయాలని యూనివర్సిటీ అధికారులను బిఆర్ఎస్వి నాయకులు కోరారు.

## ప్రకృతి వ్యవసాయ సాగు క్షేత్రం సందర్శన



**నడిగూడెం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) గడ్డిపల్లి జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ (ఎన్ ఎం ఎన్ ఎఫ్) ప్రాజెక్టు కింద కృషి సఖీలకు నిర్వహిస్తున్న ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం సఖీల బృందం సిరిపురం గ్రామంలో సమీకృత ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై క్షేత్ర సందర్శన చేసినట్లు కే.వి. కే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి.నరేష్ ఎ.కిరణ్ తెలిపారు. గ్రామ రైతు వశీకర్ల శేషు కుమార్ 1.5 ఎకరం లో సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయ, ఉద్యాన పంటలు, గొర్రెలు, నాటు కోళ్ల పెంపకం, గడ్డిజాతి పంటలు పండ్ల తోటలలో సమగ్ర ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించి రైతులకు ఆదాయాన్ని పెంచే విధానాన్ని రైతులకు వివరించడం జరిగింది. తరువాత కే.వి.కే మృత్తిక శాస్త్రవేత్త డి . నరేష్ ,ఏ.కిరణ్ పాల్గొని, జీవామృతం, ఘన జీవామృతం, వేస్ట్ డీకంపోజర్ ,వర్మి కంపోస్ట్ తయారుచేసుకొని వాడటం ద్వారా పెట్టుబడులు తగ్గించుకోని భూసార పెంచుకోవచ్చని ప్రాక్టికల్ గా తయారు చేసి తెలియజేశారు. తరువాత ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వివిధ రకాల కషాయలు అగ్నిస్త్రం, దశపర్ణి కషాయలు, నీమాస్త్రం తయారీ చేసి వాటి ఎలా చీడపిడలని నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే శాస్త్రవేత్తలు డి.నరేష్, ఎ.కిరణ్ ఈ కార్యక్రమంలో డీపిడీ (ఏటీఎం ఏ) జి. నివేదిత, వ్యవసాయ అధికారులు కే.మల్లారెడ్డి, బి. భువనేశ్వరి, అభ్యుదయ సేంద్రియ రైతు వి. శేషు కుమార్ గారు, సిరి ఫౌండేషన్ చైర్మన్ ఎం.గోపయ్య, 30 మంది కృషి సఖీలు పాల్గొన్నారు.

## సొసైటీ పరిధిలో రైతులకు యూరియా అందించాలి



**మునగాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

:సొసైటీ పరిధిలోని రైతులకు యూరియా అందించాలని ఇతర గ్రామాల రైతులకు సొసైటీ నుంచి యూరియాను ఇచ్చేది లేకుండా చేయాలని తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు బుర్రి శ్రీ రాములు డిమాండ్ చేశారు.శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశం చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో యూరియా బుక్ చేసుకున్న సొసైటీ పరిధిలో రైతులకు కాకుండా ఇతర గ్రామాల రైతులకు యూరియాని అందించడంతో స్థానికంగా సొసైటీ పరిధిలో ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. మొబైల్ యాప్ పై అవగాహన లేని రైతులు యూరియా దక్కని పరిస్థితి ఏర్పడిందన్నారు.లేనిచో పాత పద్ధతినైనా అమలు చేయాలని ఇతర గ్రామాలకు సొసైటీ నుంచి యూరియా ఇచ్చేది లేకుండా చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు యూరియాను అందే విధంగా చూడాలని కోరినారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, రైతు సంఘం మండల అధ్యక్షులు చంద్రయ్య, దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, వెంకటాద్రి, పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ నిర్మాణ పనులు

**నడిగూడెం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

:మండలంలోని చెన్న కేశవపురం గ్రామంలో నీటి నిలువ (ప్రతి నీటి బొట్టు సంరక్షణ ) పనుల ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, చెక్ డామ్స్, బోర్ వెల్ రీఛార్జ్ లు తదితర పనులను శుక్రవారం సర్పంచ్ గోసుల రాజేష్ ఉపసర్పంచ్ కటికల పుల్లయ్య గ భూమి పూజ చేసి( శంకు స్థాపన ) ప్రారంభించారు. నీటి సంరక్షణ చర్యలను చేపట్టాలన్నారు. వేసవికాలంలో నీటి సమస్య ఏర్పడకుండా జాగ్రత్తపడాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్సూర్ నాయక్, ఉపాధి సిబ్బంది, వార్డు సభ్యులు పప్పుల ఉపేందర్, పప్పుల ఉమ, పచ్చిగోళ్ళ స్వరూప, కలకొండ మనోజు, సంకోజు, కర్ణాచారీ, శివరాత్రి వీరబాబు, దార విజయ గ్రామ పెద్ద లు గుజ్జర్లపూడి అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండు ఆక్రమణలను కాపాడింది మేమే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**



ఉత్తమ్ పదవీ కాలంలో జరిగిన అభివృద్ధికి తన హయాంలో జరిగిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమా అని సవాలు చేస్తూ, ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయని, ఆయన మాట్లాడే మాటలన్నీ ఉత్తుత్తి ఉత్తర కుమారుడి మాటలేనని, అబద్ధాలు, అవినీతి, హంగు ఆర్భాటాలు అన్నీ కలిపితే అదే ఉత్తమ్ కుమార్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఓట్లు ఎలా కొల్లగొట్టాలనే ఉద్దేశంతో ఉత్తుత్తి మాటలు మాట్లాడే ఉత్తర కుమారుడు ఎన్నడూ మారడని ఇది ప్రజలు గుర్తించాలన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల నుంచి 100 పడకలకు అప్‌గ్రేడేషన్ తానే చేయించానని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. వాస్తవానికి 2023 జూలై 11న తాను ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి 30 పడకల నుంచి 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని విజ్ఞప్తి చేయగా, కేసీఆర్ సానుకూలంగా స్పందించి అదే సంవత్సరం ఆగస్టు 9న రూ.26 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. 2024 ఫిబ్రవరిలో నలుగురు మంత్రులతో కలిసి కోదాడకు వచ్చి కొబ్బరికాయ కొట్టి ఇది నేనే తెచ్చాను అన్నట్లు మాట్లాడటం చూస్తే అర్థం అవుతుందని విమర్శించారు. వాస్తవానికి కోదాడ బస్టాండ్ బీఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు పూర్తిగా ఆక్రమణలకు గురైందని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఆక్రమణలకు అడ్డుకట్ట వేసిన చరిత్ర తమదేనని అన్నారు. 30 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి కోదాడకు, హుజూర్నగర్‌కు చేసిన అభివృద్ధి ఏమీ లేదని, లిఫ్టుల పేరుతో లూటీలు చేశారని, కాంట్రాక్టుల పేరుతో కమిషన్లు దోచుకున్నారని, చివరికి రియల్ ఎస్టేట్ మాఫియాతో కలిసి కబ్జాలకు శ్రీకారం చుట్టారని ఆరోపించారు. కోదాడ లో కౌన్సిలర్ టికెట్లకు రేట్లు నిర్ణయించి అమ్ముకున్న చరిత్ర ఉత్తంకుమార్ రెడ్డి దంపతులదేనని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు కూడా కౌన్సిలర్ టికెట్ ఇవ్వాలంటే నేడు రూ.10 లక్షలు వసూలు చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధిపై చర్చకు నేను సిద్ధమని, ఉత్తం దంపతులలో ఎవరు వస్తారో తేల్చుకోవాలని, బెదిరింపులు, భయభ్రాంతులు, డబ్బు సంచులతో గెలవాలని చూస్తున్న ఉత్తం దంపతుల అరాచకాలకు కోదాడ ప్రజలు అడ్డుకట్ట వేసి, టీఆర్ఎస్అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని జోస్యం చెప్పారు.

## వీధి కుక్కల దాడిలో మేక పిల్లలు మృతి

**నడిగూడెం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**

మండలంలోని నారాయణపురం గ్రామంలో వీధి కుక్కల దాడిలో మేకపిల్లలు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తీగల శ్రీను అనే రైతు మేక పిల్లలను పాకలో ఉంచాడు. వీధి కుక్కలు పాకలోకి ప్రవేశించి మేక పిల్లలపై దాడికి పాల్పడగా పది మేకపిల్లలు అక్కడికక్కడే మృతి చెందాయని బాధిత రైతు తెలిపారు. మృతి చెందిన మేక పిల్లల విలువ సుమారు 50 వేల రూపాయల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వము ఆర్థిక సహాయము అందించాలని బాధిత రైతు కోరారు.

## అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ సహాయక కమిటీ ఏర్పాటు

**అనంతగిరి ఫిబ్రవరి 06 ప్రభాత వార్త**

:మండల పరిధిలోని మొగలాయికోట గ్రామంలో గల 1వ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ,సహాయక నూతన కమిటీని ఐసిడిఎస్ సూపర్వైజర్ గుగులోతు రజిని,గ్రామ సర్పంచ్ లింగా రామతారక సత్యనారాయణ రెడ్డి ఆద్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు రజనీ మాట్లాడు తూ అంగన్వాడీ కేంద్రాల సమర్థవంతమైన నిర్వహణ,పారదర్శకత కోసం ప్రభుత్వం అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ,సహాయక కమిటీలను ఏర్పాటు చేస్తోందన్నారు.ఈ కమిటీలు పోషకాహారం,మౌలిక సదుపాయాలు,పిల్లల హాజరును పర్యవేక్షిస్తాయని,గర్భిణీ స్త్రీలు,బాలింతలు 06 సంవత్సరాల పిల్లలకు పోషకాహారం ఆరోగ్య పరీక్షలను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.గ్రామంలోని తల్లులకు పోషకాహారం, పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం, నిధుల వినియోగం నాణ్యమైన సేవలను అందించేందుకు,అంగన్‌వాడీల ద్వారా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడంలో మాతాశిశు మరణాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయ అన్నారు.ప్రతి నెల 5వ తేదీన సమావేశం నిర్వహిస్తామనిఏమైనా మార్పులు చేర్పులు ఉంటే కమిటీ సభ్యులు చర్చించి నిర్ణయం తీసుకుంటారన్నారు.కమిటీ కన్వీనర్ గా అంగన్వాడీ టీచర్లు ఉంటారని అన్నారు..ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏర్పుల ఝాన్సీ, స్కూల్ టీచర్లు వార్డు మెంబర్స్,గర్భిణీ బాలింతలు కిషోర బాలికలు ,లింగ రాఘవరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,అంగన్వాడి టీచర్ కిన్నెర కల్పన,ఆశా కార్యకర్తలు ,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




## బొజ్జగూడెం అంగన్వాడీ కేంద్రంలో సీమంతం,అన్నప్రాసన కార్యక్రమాలు



**అనంతగిరి ఫిబ్రవరి 06 ప్రభాత వార్త:**

మండలంలోని బొజ్జగూడెం తండా గ్రామంలోని 1వ అంగన్వాడీ కేంద్రం నందు శుక్రవారం సీమంతం,అన్నప్రాసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ గుగులోతు నీలాభాయి శ్రీనివాస్,ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని హాజరై గర్భవతులకు శ్రీమంతాలు,పిల్లలకు అక్షరాభ్యాసము,అన్నప్రాసన చేయించారు.అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ఎంతో బలవర్ధకమైనని బాలింతలు గర్భవతులు,పిల్లలకు పోషక విలువలు పెంపొందించడంలో అంగన్వాడి కేంద్రాలు అందించే ఆహారం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తప్పకుండా. తీసుకోవాలని, తల్లి పాలును మించిన ఆహారం మరొకటి లేదని,తల్లి పాల వల్ల పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని ప్రతి ఒక్క తల్లి ముర్రిపాలు పట్టించాలని అన్నారు.అదేవిధంగా గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ టీచర్స్ తో పాటు స్థానికులచే ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషాన్నిచ్చిందని, అన్నారు.ఈ కార్యక్రమం ఉపసర్పంచ్ భూక్యా రవి,కార్యదర్శి ఉపేందర్,అంగన్వాడి టీచర్ లు భువన,వీరమ్మ,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు టీచర్లు సత్యవతి,,ఏఎన్ఎం రాజా సులోచన తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు



**నడిగూడెం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

వేసవి కాలంలో గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీలు ఏర్పాటు చేసి ముందస్తు ప్రణాళికలు చేపడుతున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇర్ఫాన్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ దున్న శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బోర్ మోటార్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని,వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని తెలిపారు.పైప్ లైన్లకు లీకేజీ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి మరమ్మత్తులు చేపట్టి నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం సర్పంచ్ దున్న శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులతో కలసి మంచినీటి వాటర్ ట్యాంకును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్న లింగయ్య,దున్న మనీషా,కాసాని శైలజ సతీష్,గుండు మహేంద్ర ప్రసాద్,కాసాని మాధవి గోపీనాథ్,షేక్ నాజియా రియాజ్,ఆశా కార్యకర్త ఆకారవు సునీత పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ సందర్శించిన అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు

**నాగార్జునసాగర్: ప్రభాతవా ఫిబ్రవరి 6**

పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శుక్రవారం నాడు భారత్ దర్శన్ లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 70 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు డిప్యూటీ డైరెక్టర్లు విపిన్, రామవతార్ గుప్తాల ఆధ్వర్యంలో సందర్శించారు. వీరు వారం రోజులుగా హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణపొందుతున్నారు.సాగర్ చేరుకున్నఈ బృందానికి నల్గ ండ జిల్లా రెవేన్యూ అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్( లోకల్ బాడీస్) అశోక్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు నాగార్జునసాగర్ డ్యాం ను, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధ వనములో బుద్దవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షి ంచారు. అనంతరం బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన



వీరిచే మహాస్తూపం లోని ధ్యాన మందిరంలో ధ్యానం చేయించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్, బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితోపాటుపెద్దవూర తహసీల్దార్ శ్రీదేవి, సాగర్ ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం డైరెక్టర్ డి వెంకటరమణ, కోఆర్డినేటర్ జోసెఫ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు

# నాగార్జున సాగర్ వార్త

## పౌష్టికాహార వినియోగంపై అవగాహన.

**త్రిపురారం, ఫిబ్రవరి 6. ప్రభాతవార్త:.**

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహార వినియోగం, హి మోగ్లోబిన్ పై శుక్రవారం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కల్పించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్. విజయలక్ష్మి ్మ తెలిపారు. మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో నిర్వహించిన సుపోషణ దివాస్ !! ఆరోగ్య దివాస్ పై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్,ఉప సర్పంచ్ ఇరిగి మహేష్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఆషారాణి, ఏఎన్ఎం నాగలక్షి ్మ, అంగన్వాడీ టీచర్లు కే. శేషమ్మ,కౌసర్ బే గం,ఎన్.జ్యోతి, వార్డు సభ్యులు ఆశా కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక సర్పంచి బై రం లక్ష్మీ ్మ కృష్ణ సమక్షంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ గోపిశెట్టి మల్లేశ్వరి మాట్లాడుతూ మూడేళ్లు నిండిన పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమంతో పాటు ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. బాల్యారంభ దశ అంగన్వాడి కేంద్రంలో ప్రారంభ ం కావాలని ఆటపాటల ద్వారా విద్యను అందించడంతో పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనుముల నాగమణి పాపిరెడ్డి, చింతకాయల యాదయ్య తదితరులున్నారు

## గుర్రంపోడు ఎస్సైకి పోచంపల్లి సర్పంచ్ సన్మానం

**గుర్రంపోడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

గురంపోడు పోలీస్ స్టేషన్ కి నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వెంకన్నను పోచంపల్లి గ్రామ సర్పంచ్ గుండెబోయిన కళావతి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం కలిసి సన్మానించారు. ఆయన వెంట దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండెబోయిన రాములు, పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైరు సైదులు, 9వ వార్డు మాజీ వార్డ్ మెంబర్ పూల రవి, పూల సైదులు, గుండెబోయిన సాలయ్య ఉన్నారు.

## కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తా

**పెద్దవూర ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**



కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎనిమిదవ వార్డ్ మెంబర్ పున్ రెడ్డిరవీందర్ రెడ్డి అన్నారు. ఎస్సీ కాలనీలో 8వ వార్డు నెంబర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ అయితబోయిన వెంకటయ్యతో కలిసి శుక్రవారం బోరు మోటర్ కనెక్షన్ ఇచ్చి మోటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. కాలనీవాసుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఉదయ్ కిరణ్, ఐదో వార్డ్ మెంబర్ ఊరే రేణుక, బొడ్డు బాలు, ఊర పవన్, సురేందర్, వెంకటేష్, ఎస్సీ కాలనీ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 6:**



హాలియా మున్సిపాలిటీ పరిధిలో జరుగనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు -2026 సందర్భంలో పోస్టల్ బ్యాలెట్ వర్గానికి చెందిన అర్హులైన ఓటర్ల కోసం హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఫెసిలిటేషన్ సెంటర్ ను ఈనెల 7, 8 తేదీలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం, అధికారుల పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల విధుల్లో నియమితులైన పోలింగ్ సిబ్బంది, జోనల్ అధికారులు మరియు ఇతర ఎన్నికల డ్యూటీలో ం హక్కును వినియోగించుకునేందుకు ఈ పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవలసిందిగా కోరారు. అదే విధంగా ఎనికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు 7వ తేదీ ఉదయం 10 గంటలకు మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకుంటే పోస్టల్ ఖాళీ బ్యాలెట్ బాక్స్ కి తాళం వేసి సీజ్ చేయనున్నట్లు పోటీ చేయు అభ్యర్థులు సమయానికి హాజరుకావాలని

## తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి

**పెద్దవూర, ఫిబ్రవరి 6 ప్రభాతవా**



కార్మిక ప్రజా వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ జీవోను వెంటనే రద్దు చేయాలన్ని బషీ ర్, లింగంపల్లి వెంకటమ్మలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆశా వర్కర్ల సమక్షంలో డాక్టర్స్ నగేష్, ఆదిత్యల కు సంబంధించిన నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక రైతంగ వ్యతిరేక నిర్ణయాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. కార్మిక వర్గం వందేళ్ళ క్రితం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను కాల రాసిందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక వర్గం రైతాంగం పెద్ద ఎత్తున పోరాడుతుందని అన్నారు. ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను కార్మిక వర్గం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాస్ ఆశ వర్కర్లు సైదమ్మ సునీత ప్రేమలత మంగ జయమ్మ మరియమ్మ కృష్ణవేణి నాగలక్షి ్మసత్యమ్మ, శోభ, ఎల్లమ్మ, అలివేలు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంత వధవనంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**



సాధారణ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించుకునేందుకు కృషి చేయాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రొసీడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణకు హాజరైన 96 మంది అధికారులకు మాస్టర్ ట్రైనర్స్ నరేందర్ రెడ్డి, దశరథలు శిక్షణ ఇచ్చారు. పోలింగ్ రోజున అధికారులు పాటించాల్సిన నిబంధనలు ఓటింగ్ ప్రక్రియ నిర్వహణ అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బ్యాలెట్ బాక్స్ సీలింగ్ మొదలైన విషయాలను విపులంగా వివరించారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా శాంతియుతంగా జరిగేలా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ మీరాబాయి, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఎంఈఓ గురువారావు, మున్సిపల్ ఆర్వో అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, రేణు కుమార్ తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సర్పంచ్ బైరెడ్డి



**గుర్రంపోడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

మండలంలోని పాల్వాయి గ్రామపంచాయతీ చెందిన బైరెడ్డి సత్యనారాయణ తన మానవత్వాన్ని చాటుకున్నాడు శుక్రవారం నాడు తన గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఎదురుగా దేవరకొండ నల్లగొండ ప్రధాన రహదారి పైన ప్రమాదాస్తు మృతి చెందిన సంఘటన పాల్వాయి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మృతి చెందిన సంఘటన గ్రామస్తులు వెంటనే గ్రామ సర్పంచి బైరెడ్డి సత్యనారాయణకు తెలియపరచగా అతను వెంటనే ప్రమాద స్థలాలు చేరుకొని వానరము ( కోతి) నీ మానవ సంప్రదాయం ప్రకారం మరణించినటువంటి కోతిని అంత్యక్రియలను నిర్వహించినారు. ఈ సందర్భంగా మృతిచెందిన కోతికి పూలమాల తో అలంకరించి డప్పు వాయిదాల మధ్య గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించినారు జంతువుల పైన ప్రేమ దయ చూపిన టువంటి గ్రామ సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ ను గ్రామస్తులు అభినందించినారు.

## గుర్రంపోడు నూతన ఎస్సై వెంకన్నను సన్మానించిన కుప్ప అమరేందర్ గౌడ్

**గుర్రంపోడు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**

గుర్రంపోడు మండల పోలీస్ స్టేషన్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకన్న ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుప్ప అమరేందర్ గౌడ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం,నేరాల నియంత్రణ కోసం పోలీస్ యంత్రాంగానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మేడి వెంకన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్సీ సెల్శివర్ల శేఖర్,వెలుగు లక్ష ్మయ్య,రేపాక సైదులు,ఇటికాల జానయ్య తదితరులు ఉన్నారు

# ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికవర్గం పోరాటానికి సిద్ధం కావాలి...

**నాంపల్లి ,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలతో మోడీ మెడలు వంచుతామని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు.శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలు వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు.వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు.బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలలో29 చట్టాలను4 లేబర్కోడ్స్‌గా మార్పు చేయడం



దుర్మార్గమన్నారు.ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారని కార్మికులు సమ్మె చేసే హక్కు,సంఘం పెట్టుకునే హక్కు,జీతభత్యాలపై పోరాడే హక్కు కోల్పోతారన్నారు.పనిగంటలు విపరీతంగా పెరుగుతాయన్నారు.వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26 వేలు అమలు స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని,గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆశ వివోఏ మధ్యాహ్న భోజనం అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని అసంఘటితరంగా కార్మికులకు కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ఆపకపోతే ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు ప్రతిఒక్కరూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని అందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు గాదెపాక మరియమ్మ,సులోచన,డ్రైవర్స్ యూనియన్ నాయకులు నాంపల్లి నత్యం,శ్రీశైలం,ఈరవమ్మ,రాములమ్మ, పార్వతమ్మ,నాగమ్మ రవితేజ,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలి.

**ఆలేరు ,ఫిబ్రవరి 6, ప్రభాత వార్త:**

ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు .శుక్రవారం ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రొసీడింగ్ ఆఫీసర్లు ,అసిస్టెంట్ ప్రొసీడింగ్ ఆఫీసర్లకు ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై అధికారులకు తగు సూచనలను సలహాలను అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిసిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని ,బ్యాలెట్ బాక్స్ ను ఏ విధంగా ఆపరేట్ చేయాలని, ఓటింగ్ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు ఎలా పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలను తదితర అంశాలపై వివరించారు .ఈ కార్యక్రమంలో ఆలేరు



మున్సిపల్ ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ ఆర్డిఓ కృష్ణా రెడ్డి , కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి , రిటర్నింగ్ ఆఫీసర్లు వి ఆంజనేయులు, ఎం.సత్యాంజనేయ ప్రసాద్, పి.అనురాధ, హేమంత్ కుమార్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు వెంకటేష్, ఏం. తిరుపతి రెడ్డి, కే.ఉమా శంకర్, ఎస్. సత్తిరెడ్డి మరియు సిహెచ్. ఉదయ్ కుమార్ మున్సిపల్ మేనేజర్ బి.జగన్ మోహన్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# బీఆర్ఎస్ లో చేరిన కుండే శివ

**ఆలేరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

: ఆలేరు పట్టణ కేంద్రంలో మాజీ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కుండే శివ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బి ఆర్ ఎస్ పార్టీ సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల ఆదరణ పొందుతోందని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన గౌరవం బాధ్యతలు కల్పిస్తామని అన్నారు నియోజకవర్గం లో పార్టీ బలపడేందుకు దోహదపడుతుందని అన్నారు. ఆలేరు మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో మాజి సర్పంచ్ జంపాల దశరథ, సెక్రెటరీ జనరల్ కుండే



సంపత్,వట్టిపల్లి మొగలి మల్లయ్య, బి ఆర్ ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి రాయపురం శ్రీనివాస్,వార్డు వస్పరి బాలయ్య, తీపిరెడ్డి మహేందర్ రెడ్డి, రాయపురం శేఖర్, సుధాకర్ పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే కాంగ్రెస్ కు పట్టం కట్టండి : ఐలయ్య

**బొమ్మలరామారం (యాదగిరిగుట్ట )ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

అతి పవిత్రమైన ఓటును వృధా చేసుకోవద్దని అభివృద్ధి చేసే కాంగ్రెస్ సిపిఐ సిపిఎం అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింలు కోరారు. శుక్రవారం యాదగిరిగుట్ట లో ఎన్నికల ప్రచారం అనంతరం మీడియాతో సిపిఐ సిపిఎం నాయకులతో కలిసి వారు మాట్లాడారు. ప్రతి గడపలో ప్రజలు నీరాజనం పడుతున్నారని



జిల్లాలో 6 మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం చేసుకోని ఉందని జోస్యం చెప్పారు. కమిషన్ల కోసం యాదగిరిగుట్ట నిర్మాణం చేసి అనేకమందిని రోడ్డున పడేసారని వారిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఓట్లు అడిగే నైతిక హక్కులేని బిజెపి చీకటి ఒప్పందం పొత్తు కుదుర్చుకున్నారని ఆరోపించారు. యాదగిరిగుట్ట కాబోయే మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ గా భరత్ వాణి ఏకగ్రీవం ఎన్నిక అయ్యారని గుర్తు చేశారు. అడ్వాన్స్ గా అభినందనలు తెలిపారు.

# మూడో వార్డులో ప్రచారం

**చండూరు,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:**

మున్సిపాలిటీలో గల మూడో వార్డులో జోరుగా బి ఆర్ఎస్ పార్టీ మూడో వార్డు అభ్యర్థి సామ సుజాత యాదవరెడ్డికి మద్దతుగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారుమూడో వార్డు ప్రజలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**చండూరు,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఓటు హక్కు కలిగి ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న అధికారులు పోస్టల్ బ్యాలెట్‌లను,అధికారులను ఓటు హక్కు వినియోగించుకోవాలని నల్లగొండ జిల్లా ఎన్నికల సహాయ అధికారి,మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల7,8 తారీకులలో మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్న పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్ నందు ఓటర్ కార్డు,డ్యూటీ కార్డు జిరాక్స్‌లను జతచేసి ఫామ్ 12 నింపి పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.ఈ అవకాశాన్ని ఎన్నికల విధులు నిర్వహించేవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జనావాసాల మధ్య సెల్ టవర్ వద్దు.....

**చింతపల్లి,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:**

జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మించవద్దని మండల పరిధిలోని



కుర్మేడు గ్రామ ప్రజలు అభ్యంతరం తెలిపారు.టవర్ నిర్మిస్తున్న స్థలంవద్ద పలువురు గ్రామస్తులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు.ఈ నిర్మాణంవల్ల ప్రమాదాలతోపాటు అనారోగ్యాలకు గురవుతామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ శివారున టవర్ నిర్మిస్తే ఇబ్బంది లేదని గ్రామస్తులు పేర్కొన్నారు.గ్రామంలోని సర్వే నెం.92లో హనుమాన్‌గుడి పక్కన టవర్ నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తుండగా ఈ విషయం తెలుసుకున్న పలువురు అక్కడకు చేరుకుని పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.టవర్‌ను ఏర్పాటుచేస్తే రేడియేషన్‌తో చిన్నపిల్లలు,గర్భిణులు, బాలింతలు,వృద్ధులు భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం పొంచిఉందని గ్రామంలోని ఇళ్లకు మధ్యలో టవర్‌ను ఏర్పాటు చేస్తే ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు.గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా,స్థానికుల అభిప్రాయ సేకరణ లేకుండా టవర్ పనులు చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అక్రమంగా నిర్మిస్తున్న టవర్ పనులను తక్షణమే నిలిపివేయాలని తహసీల్దార్ విజయ లక్ష్మి ,ఎంపీడీఓ సుజాత,పంచాయతీ కార్యదర్శి తిరుపతికి గ్రామస్థులు పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చినమ్మ లాలయ్య,మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం,కృష్ణయ్య,ఎల్లయ్య,శ్రీను,సత్తయ్య,మంగయ్య,రాములు,చిన్న నర్సింహా, రఘు,వెంకటేష్,మహేష్,తదితరులు వున్నారు.

## కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ..

**రాజపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

చల్లూరు గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొన్నారు. కురుమ కుల పెద్ద మనుషులు, సంఘం నాయకులు, సభ్యులు ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఎమ్మెల్సీకి ఘన స్వాగతం పలికారు. క్యాలెండర్ ఆవిష్కరించారు. బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. కురుమ సంఘం ఐక్యత, సామాజిక అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. కురుమ సంఘానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని. చల్లూరు కురువ సంఘ భవనానికి నిధులు కేటాయిస్తానని అన్నారు. గత ఏడాది నిర్వహించిన బీరప్ప కళ్యాణ మహోత్సవానికి సహకరించిన, వివిధ గ్రామాల కురుమ పెద్దలకు ఇతర కుల పెద్దలకు, ఇటీవల నూతనంగా గెలిచిన కురుమ ప్రజాప్రతినిధులన సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూకంటి ప్రవీణ్ కుమార్, వస్పరి సుధాకర్, సర్పంచ్ భీమ గాని రూప బాలనరసయ్య, శిరీష నాగరాజు , వెంకటేష్, బొంత సుధాకర్,మీస బాలయ్య, మీస కిష్టయ్య, దిడ్డిగ రమేష్, బైకని తిరుపతి, చెట్టుకూరి కుమార్ పాల్గొన్నారు.

# ముగిసిన స్వామి వారి బ్రహ్మోత్సవాలు

### వేదమంత్రాలతో శతఘటభిషేకం
### దర్శించి తరించిన భక్తులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 06** జనవరి 29న ప్రారంభమైనటువంటి శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్స వాలు శుక్రవారం సాయంత్రం స్వామివారి ఏకాంత సేవతో, పవళింపు సేవతో ముగిసినవి. నల్లగొండ జిల్లా నార్కెట్పల్లి మండలం గోపాలపల్లి గ్రామంలో కొండపై ప్రసిద్ధ హరి హర క్షేత్రం లో వారి జాల వృక్షం కింద స్వయంభువుగా వెలిసినటు వంటి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్స వాలు శుక్రవారం నిర్వహించిన క్రతువులతో ముగిసినవి. శుక్రవారం స్వామి వారి సన్నిధిలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శ్రీ స్వామివారి శతఘటాభిషేకం నిర్వహించారు. బ్రహ్మోత్స వాలలో అత్యంత పవిత్రమైన ఘట్టం శతఘటభిషేకం. శత అంటే 100 కళశాలతో స్వామివారికి అభిషేకం చేయడం వల్ల ఉత్స వాల వేడిని శాంతింపజేసి, క్షేత్రమంతా సానుకూల శక్తిని నింపడం. 100 కళశాలలోని పవిత్ర జలాలు ఆధ్యాత్మికంగా నూరేళ్ల ఆయుష్షును (శతమానం భవతిని) సూచిస్తాయి. వివిధ మూలికలు పంచామృతాలతో కూడిన ఈ జలాలు కొండపై ఒక ప్రత్యేకమైన అయస్కాంత తరంగాలను సృష్టిస్తాయి. ఇవి భక్తుల ఆరోగ్యానికి మానసిక స్థితికి మేలు చేస్తాయని అర్చకులు తెలిపారు. శత కలశాలలో నీటిని వేదమంత్రాలతో స్వామివారికి అభిషేకం చేసి అత్యంత పవిత్రమైన ఘట్టాన్ని మరింత ఆధ్యాత్మిక భావనతో పూర్తి చేశారు. ఇంతటి అద్భుతమైన ఘట్టాన్ని చూడ్డానికి సుదూర ప్రాంతాల నుండి కూడా భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని మానసిక



ప్రశాంతతను, ఆధ్యాత్మిక భక్తి భావన లు పొంది కృతార్థులయ్యారు. అభిషేకం అనంతరం ఉత్స వాల కొరకు ఆహ్వానించబడిన సకల దేవతలకు సగౌరవంగా వీడ్కోలు పలికే ఖిఉద్వాసనఖి క్రతువును నిర్వహించారు. "సర్వగ్రహారూపాయ నమః" గ్రహదోష పరిహారం కొరకు శ్రీకృష్ణ పరమాత్మను అష్టోత్తరంలో "సర్వగ్రహ రూపాయ నమః" అని కీర్తిస్తారు. నవ గ్రహాలన్నీ ఆ పరమాత్మ అధీనంలోనే ఉంటాయి. గ్రహచారం అనుకూలించని వారు జాతకరీత్యా కష్టాల్లో ఉన్నవారు, వేరే ఏ పూజలు చేయలేక పోయినా, ఈ నామాన్ని స్మరిస్తూ వేణుగోపాల స్వామిని శరణు వీడితే గ్రహదోషాలు తొలగి పోతాయని అర్చకులు భక్తులకు వివరించారు. ఉత్స వాల ముగింపు సందర్భంగా నిర్వహించిన ప్రతి కార్యములోని అంతరార్థాన్ని భక్తులకు వివరిస్తూ ఆలయ వ్యవస్థ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, కార్య నిర్వాహణ అధికారి చిట్టెడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలను పూర్తి చేశారు. భగవత్ గీత లోని విభూతి యోగం పారాయణం చేయడం వల్ల కూడా గ్రహ పీడల నుండి విముక్తి కలుగుతుందని, గోపులాయ పల్లి కొండపై వెలిసిన వేణు గోపాలస్వామి కృపాకటాక్షాలు అందరిపై





ఉండాలని అర్చకులు వేదాశీస్సు లు అందించారు. సాయంకాలం ఉత్స వాల ముగింపుకు సూచకంగా ధ్వజపట ఉద్వాసన మూగబలి దేవత ఉద్వాసన శ్రీ పుష్ప యాగము ఏకాంత సేవలు పవళింపు సేవ నిర్వహించి ఉత్సవ సమాప్తిని ప్రకటించారు. పూజాది కార్యక్రమాలలో యజ్ఞచార్యులు ప్రతాపపురం మత్స్యగిరి స్వామి, వెంకటాచార్యులు, హేమంత కుమారాచార్యులు, వెంకట పవనా చార్యులు, కృష్ణమాచార్యులు, అర్చక బృందం, గ్రామ సర్పంచ్ మచ్చ జయసుధ ముత్యాలు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు, భక్తులు, ఆలయ సిబ్బంది, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బోయగుబ్బ అంగన్వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :** పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని గ్రామ సర్పంచ్ రేగులగడ్డ స్వామి అన్నారు. చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసాన్ని పురస్కరించుకుని గర్భిణీలకు శుక్రవారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు సైదమ్మ, నవనీత ఆధ్వర్యంలో గర్భిణీలకు పూలు, పండ్లు, నూతన వస్త్రాలు అందజేసి గాజులు తొడిగించి సంప్రదాయబద్ధంగా సీమంతాలు నిర్వహించారు. అనంతరం గర్భిణీలకు పౌష్టికాహారం ప్రాముఖ్యతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీలు సమతుల్యమైన పోషకాహారం తీసుకుంటే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని



గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు గోపగోని శ్రీనివాస్, విద్యా వాలంటీర్ శాంతి, అంగన్వాడీ ఆయాలు ధనమ్మ, సుకన్య, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల హుండీ ఆదాయం 26 లక్షలు

### గతం కన్నా పెరిగిన ఆదాయం..

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 06** నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలోని భక్తుల కొంగు బంగారం గా విరాజిల్లుతున్నటువంటి చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం ఇటీవలి నిర్వహించిన స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల హుండీల ఆదాయాన్ని లెక్కించారు. ఉదయం 9.00 గంటల నుండి గట్టుక్రింద అమ్మవారి ఆలయ హుండీలు మరియు గట్టుపైన శ్రీ స్వామివారి ఆలయ హుండీలను శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవముల సందర్భంగా భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను లెక్కించారు. గట్టు క్రింద అమ్మవారి ఆలయ హుండీ ఆదాయము రూ.3,79,467/ లు మరియు గట్టుపైన స్వామివారి ఆలయ హుండీ ఆదాయము రూ.22,34,770/ లు మొత్తం 16 రోజులకు గాను రూ. 26,14,237/ లు (అక్షరాల ఇరవై ఆరు లక్షల పద్నాలుగు వేల రెండువందల ముప్పది ఏడు రూపాయలు మాత్రమే) లు, అన్నదానము ద్వారా రూ.46,739/ లు



(అక్షరాల నలభై ఆరు వేల ఏడువందల ముప్పది తొమ్మిది రూపాయలు) ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు. ఇట్టి హుండీ ఆదాయమును గత సంవత్సరపు 12 రోజుల హుండీ ఆదాయము రూ 16,45,100/ పోల్చిచూడగా గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం రూ. 9,69,137/లు అధికంగా వచ్చాయని తెలిపారు. హుండీల లెక్కింపు కార్యక్రమంలో కె. భాస్కర్, అసిస్టెంట్ కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, నల్లగొండ , నేతకాని కృష్ణయ్య చెర్వుగట్టు సర్పంచ్, వారాల రమేష్, మాజీ ఉత్సవ కమిటి సభ్యులు, శ్రీ దుర్గ శివసాయి సేవా సంఘం సభ్యులు, విజయవాడ, బ్యాంక్ ఆఫ్ బరోడ, నార్కట్పల్లి బ్రాంచి సిబ్బంది మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.




## పిల్లల బంగారు భవిష్యత్తుకు అంగన్వాడీ తొలి మెట్టు

### - వట్టిమర్తి సర్పంచ్ మేడి శ్రీలత శ్రీనివాస్



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :** పిల్లల బంగారు భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలే తొలి మెట్టని సర్పంచ్ మేడి శ్రీలత శ్రీనివాస్ అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో కలిసి అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలే పిల్లలకు తొలి బడి అని, ఇక్కడే వారి విద్యా జీవనానికి పునాది పడు తుందన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే బలవర్ధకమైన పోషకాహారం పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బెల్లీ భవాని, ఎనిమిదో వార్డు సభ్యుడు, ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ, అంగన్వాడీ టీచర్ బూరుగు అరుణ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-1లో చిన్నారులకు శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ సింగిరెడ్డి పరమేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అందె అండాలు రాములు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అంగన్వాడీ కేంద్ర ఆవరణలోని సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులతో తొలి అక్షరాలను రాయించి ఆశీర్వదించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో నెలవారీ ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంతంగి కరుణాకర్ గౌడ్, ఉపాధ్యాయులు జయంతిమాల, చేపూరి దయాకర్, తల్లిదండ్రులు జంగిటి మేఘన, సింగిరెడ్డి కావ్య, అందె మహేశ్వరి, రేపాక లిఖితతో పాటు కిషోర బాలికలు మేడి అక్షిత, వరలక్ష్మి, దుర్గ పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం జిల్లా కార్యవర్గ సమావేశం

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:**

నల్లగొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం కార్యవర్గ జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ విచ్చేసి ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా పాలనలో వికలాంగులకు అన్ని విధాలుగా వికలాంగులకు సంబంధించిన 5 రిజర్వేషన్ ప్రభుత్వ శాఖల్లో అమలు చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇద్దరు వికలాంగులు పెళ్లి చేసుకుంటే ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా ఉండేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇద్దరు వికలాంగులు పెళ్లి చేసుకుంటే రెండు లక్షల రూపాయలు ఇచ్చే విధంగా జీవో తీసుకొచ్చి ఇవ్వడం జరుగుతుందని, కళ్యాణ లక్ష్మి ద్వారా రూ.1,25,000 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇద్దరు వికలాంగులు పెళ్లి చేసుకుంటే రూ. 3,25,000 ఇవ్వడం జరుగుతుందని, ఉన్నత విద్యలో 5 శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ సహకార సంస్థ ద్వారా వికలాంగులకు ఉపకార వేతనాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. వికలాంగులకు స్కూటీలు, వీల్ చేయర్లు, మొబైల్ బ్యాటరీ సైకిల్స్ ఇయరింగ్ మిషన్స్ బ్లైండ్ వాళ్లకు స్టిక్స్, 5 జి



మొబైల్ ఫోన్స్, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. వికలాంగుల ఉపకరణాలకు ఈనెల 10వ తారీఖు వరకు అర్హులైన ప్రతి ఒక్క వికలాంగులు ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకోవాలని, నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నటువంటి మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల చెయ్యి గుర్తుపై వికలాంగులందరూ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని పిలుపు ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులుగా వున్నటువంటి షేక్ లతీఫ్ రాష్ట్ర కమిటీలో స్థానం కల్పిస్తూ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియామకం చేయడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కోడ్స్ రద్దు చేయాలి

### ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి సిఐటియు



**తిప్పర్తి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా 10 జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మిక వర్గం పాల్గొని జయ ప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం పిలుపునిచ్చారు. శుక్రవారం తిప్పర్తిలో ఆశ వర్కర్స్ ఆధ్వర్యంలో పీహెచ్ఎస్సి లో మరియు వివోఎ ల ఆధ్వర్యంలో ఏపీఎం గారికి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బిక్షం మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వ భౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని విభజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వివోఏ, ఆశ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని వారికి కనీస వేతనం 26000 నిర్ణయించాలని ఆశలకు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించి వేతనాలు ఇవ్వాలని సెర్ప్ ద్వారా కనీస వేతనం నిర్ణయించి ఇవ్వాలని అన్నారు కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం ప్రతి కార్మికులకు కల్పించాలని కార్మిక హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఫిబ్రవరి 12 సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు దాసరి నిర్మల ఎలుక కోటిరెడ్డి, ఎండి రూమాన,అనిత దానమ్మ ,పూలమ్మ,అ విజయ, ప్రేమలత, వసంత తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండ నా గుండె..నా ఇల్లు..

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్ షో

### అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

### భారీ మెజార్టీతో 48వ కార్పొరేటర్ యామ కవితా దయాకర్ గెలిపించాలి

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** నల్గొండ మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా 48 వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న యామ కవితా దయాకర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ పట్టణంలోని రామగిరి నుండి శివాజీ నగర్ మీదుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 48వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ యామ కవిత దయాకర్ తో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ ప్రజలు నా బిడ్డలని నల్లగొండ నా గుండె నా ఇల్లు అని మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ ఆపద వచ్చిన తనని సంప్రదించవచ్చు అని అన్నారు. ఇంత ఎండలో నాకోసం వచ్చిన మీ అందరికీ నా నమస్కారాలని, కష్టపడి తత్వం శ్రమించే పట్టుదల ఉన్న వ్యక్తి యామ కవిత దయాకర్ అని, ఆమెకు వార్డులో పోటీ లేదని, మీరంతా భారీ మెజార్టీతో గెలిపించి మీరు ఆమెను ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. నల్గొండ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ప్రతి వార్డు సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని తెలిపారు. 48వ డివిజన్ అభివృద్ధికి యామ కవిత దయాకర్ సమర్థ నాయకత్వాన్ని అందిస్తారని, ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని, డివిజన్ ప్రజల సంక్షేమం కోసం డివిజన్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ జెండా ఎగరాలని కోరారు. నల్గొండ పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని, అభివృద్ధి కొనసాగాలంటే యామ కవితా దయాకర్ కు మీ అమూల్యమైన ఓటు వేయాలని ప్రజలకు





పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ పాశం రామ్ రెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, 48వ డివిజన్ ఇన్చార్జిలు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# కష్టం మిల్లింగ్ రైస్ ( సి ఎం ఆర్)

## ఈనెల 28 లోగా చెల్లించాలని రైస్ మిల్లర్లకు ఆదేశాలు

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్



**నల్గొండ. ప్రభాతవార్త .ఫిబ్రవరి 6** శుక్రవారం ఆయన తన చాంబర్లో 2024,25 సిఎం ఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024,25 కు సంబంధించిన సిఎంఆర్ లక్ష్యాలను ఎలాంటి పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. 2025-26 రబీ సీజన్ దృష్ట్యా మిల్లర్లు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని, గన్ని బ్యాగులను కార్పొరేషన్ కు అప్పగించాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి టి.వెంకటేష్, పౌర సరఫరాల డిఎం .బి రామ్ పత్తి, నల్గొండ రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు నారాయణ ,శ్రీనివాస్,భద్రాద్రి ఇంద్రారెడ్డి మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ గౌరు వెంకటేశ్వర్లు, బాబి, తదితరులు హాజరయ్యారు.

# చందంపేట మండలం లోని నల్లచలముల గ్రామంలో కరెంటు షాక్

### రైతుకు తీవ్ర గాయాలు

**చందంపేట ప్రభాతవార్త ఫిబ్రవరి 6** చందంపేట మండలంనల్లచలముల చెందిన లింగాలవెంకటేశ్వర్లు తండ్రి లింగయ్య వయసు 55 సంవత్సరాలు శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో అతని వ్యవసాయ పొలంలోని మోటారు కు కరెంటు రాకపోవడంతో అక్కడే ఉన్న కరెంటు ట్రాన్స్ఫారం వద్దకు వెళ్లి చూస్తుండగా ట్రాన్స్ఫారం యొక్క ఆన్ ఆఫ్ చేసే పైపు చేతికి తగలడం వలన కరెంటు షాట్ కొట్టడం పెద్ద మంటలు రావడం జరిగింది ఆ యొక్క రైతుకు తీవ్ర గాయాలకు కావడం జరిగింది పక్క పొలంలో ఉన్న రైతులు చూసి పరుగులు తీసి ఆ మంటలను ఆపి అతను రక్షించడం జరిగింది అప్పటికే తీవ్రంగా ఖాళీ పోవడం జరిగింది అక్కడి నుండి హుటాహుటిగా దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో రైతు యొక్క గాయాలు తీవ్రంగా ఉన్నాయని డాక్టర్లు చెప్పడంతో భయభ్రాంతులతోని హైదరాబాద్ ఎల్బీనగర్ లో ఉన్న ఓ హాస్పిటల్ కి తరలించి చికిత్స పొందుతున్నారు అతనికి ప్రస్తుతం విషమంగా ఉంది అని డాక్టర్లు చెప్పడంతో ఆ యొక్క గ్రామపంచాయతీ సర్పంచ్ పోలగోని సత్యనారాయణగౌడ్ పలువురు గ్రామస్తులు హాస్పిటల్ వద్దకు చేరుకున్నారు



# నేడు స్వామి వారి మాస కల్యాణం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 06** నార్కెట్ పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో స్వామి అమ్మవార్ల మాస కల్యాణోత్సవం నేడు ఉదయం పది గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించ నున్నట్లు ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. కల్యాణంలో పాల్గొనదలచిన భక్తులు 8978991500, 9949034526, నంబర్లపై సంప్రదించి కమిటీ సభ్యులకు సూచించాలని కోరారు. మాస కళ్యాణం సందర్భంగా భక్తుల దాతృత్వంతో కళ్యాణ ఉత్సవం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

## విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేసిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి

**బీబీనగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మాజీ ఎంపీపీ, జడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఉదయం ప్రత్యేక క్లాసులు తీసుకోవడంతో విద్యార్థుల కోసం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోలి ప్రణీత పింగల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభ ఏ కారణం చేత అయిపోవద్దని, విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటీసీ పంజాల వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటీసీ మన్నె బాలరాజ్, మాజీ ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి,బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ .అక్బరు,వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి ్మ రవి,కాసుల వరలక్ష్మి ్మ మహేష్ గౌడ్,పంజాల ప్రవీణ్ గౌడ్,పాశం కవిత మహిపాల్,సోమ శివక ుమార్,న ెల్లుట్ల శ్రీశైలం,పిట్టల శ్యామల శ్రీనివాస్,బుర్రి సుదర్శన్,రొడ్డ శ్రీను,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండీ . మోహిత్, తుమ్మల నరసింహ్మా రెడ ్డి,దేవరుప్పల శ్రీధర్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్, గొలనుకొండ వెంకటేశ్,హాజి బాయ్,ఆకుల రఘు, ఎండీ .మస్తాన్,పంజాల వేణు గౌడ్,కాసుల అజయ్ కుమార్, గొలనుకొండ శ్యామ్,బింగి చంద్రశేకర్ యాదవ్,ఎండీ .అస్లాం,ఎండీ జహంగీర్,పొట్ట శరత్,ఆకుల భరత్, ఊటుకూరి నాని, ప్రధానోపాధ్యాయులు ఇందిర, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల విధుల్లో అప్రమత్తత తప్పనిసరి

**అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు**

***గుండాల (మోత్కూర్ )ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:***

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి చిన్న నిర్లక్ష్యానికీ తావులేకుండా అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు స్పష్టం చేశారు.శుక్రవారం మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు (పీఓలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓలు) కోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ పాల్గొని పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం నుంచి ముగింపు వరకు ప్రతి అంశాన్ని పక్కాగా పర్యవేక్ష ించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనన్నారు. పోలింగ్ సామగ్రి స్వీకరణ సమయంలోనే బాలెట్ పేపర్లు, పోలింగ్ బాక్సులు, సీల్స్, ఫారమ్‌లను పూర్తిగా తనిఖీ చేసి, ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు.ముఖ్యంగా పోలింగ్ బాక్సులను ఓపెన్ చేయడం, సీలింగ్ వేయడం, ఓటింగ్ ముగిసిన అనంతరం పోలింగ్ బాక్సులను భద్రపరచడం వంటి అంశాల్లో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, మహిళా ఓటర్లకు ప్రాధాన్యతనిచ్చి సహకారం అందించాలని సూచించారు. ఓటింగ్ ప్రక్రియ మొత్తం పూర్తిగా నిష్పాక్ష ికంగా, పారదర్శకంగా సాగాలని, ఏ పార్టీకి గానీ వ్యక్తికి గానీ అనుకూలంగా వ్యవహరించే పరిస్థితి ఉండకూడదని హెచ్చరించారు.శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

## 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



**బీబీనగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**

ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ లేబర్ కోడ్స్ విబిజి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో సమ్మె ప్రదర్శన, సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మాజీ జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ శ్రీను, ఓవల్దాస్ హరికృష్ణ నాంపల్లి భాస్కర్, నాయకులు ఉపేందర్, జంగయ్య, కరుణాకర్, పాహజాన్, మాలిక్, శివ, బిక్షపతి, అరుణ్, యాదగిరి, సుధాకర్, మధు, పవన్, వెంకటేష్, సందీప్, గోవింద్, బాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**గుండాల (మోత్కూర్) ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**

మోత్కూర్‌లో సంక్షేమ పథకాల అమలు కావాలన్నా, సమగ్ర అభివృద్ధి జరగాలన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం అత్యవసరమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మోత్కూర్‌లోని స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేల్‌తో కలిసి వార్డు ఇంచార్జులు, మున్సిపల్ అభ్యర్థులతో ఎన్నికల సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే అభ్యర్థులు తమ తమ వార్డుల్లోని సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి దృక్పథాన్ని వివరించాలని అన్నారు. ముఖ్యంగా స్పష్టమైన విజన్‌తో ప్రజల ముందుకు వెళ్లాలని, ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్ల వివరాలను సేకరించి వారితోనూ సంప్రదింపులు జరపాలని దిశానిర్దేశం చేశారు.ఎమ్మెల్యే మందుల సామేల్‌తో కలిసి ఎంపీ వార్డుల వారీగా పరిస్థితిని సమీక్ష ిస్తూ, ఎన్నికల వ్యూహాలు, స్వతంత్ర అభ్యర్థులతో చర్చలు, ఓటర్ల నాడిని పసిగట్టే అంశాలపై అభ్యర్థులకు పలు కీలక సూచనలు చేశారు. మోత్కూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష ్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.మొత్తం 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీతో పాటు పొత్తులో భాగమైన సీపీఐ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని ఎంపీ, ఎమ్మెల్యేలు ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఎన్నికల ఇంచార్జ్ సంధ్యారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, పార్టీ నాయకులు వంగాల సత్యనారాయణ, గుండగొని రామచంద్రు, కంచర్ల యాదగిరి రెడ్డి, డాక్టర్ గుర్రం లక్ష్మీ ్మ నర్సింహారెడ్డి, పగిడిపాటి యుగంధర్‌తో పాటు పలువురు అభ్యర్థులు, నాయకులు పాల్గొన్నారు.

**భువనగిరి వార్త**

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి విరాళం

**బీబీనగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**



మండలంలోని రహీం ఖాన్ గూడెం గ్రామంలో గల పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కొరకు బీబీనగర్ కు చెందిన పేర బోయిన మమత బస్వరాజ్ యాదవ్ 25 వేల ఆర్థిక సహాయాన్ని ఆలయ చైర్మన్ పంజాల కుమార్ గౌడ్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నవ్య శృతి అరవింద్, మాజీ సర్పంచ్ ఆల్వ సత్తిరెడ్డి, ఉప సర్పంచ్ మంచాల ప్రభాకర్, నాయకులు నోముల రాంరెడ్డి, మంచాల నరహరి, పంజాల బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కారం

**బీబీనగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్డమ్ పాఠశాల సమీపంలో గత పది సంవత్సరాలుగా రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాన్ని గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ విద్యుత్ అధికారులతో మాట్లాడి ఎవరికి ఇబ్బందులు లేకుండా అనువైన స్థలంలో ఏర్పాటు చేశారు. ప్రమాదకరంగా ఉన్న స్తంభాన్ని తొలగింపు పట్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి ్మ రవీందర్, కాసుల వరలక్ష్మి ్మ మహేష్ గౌడ్, సోమశివ, నెల్లుట్ల శ్రీశైలం, బుర్రి సుదర్శన్, పొట్ట శరత్ తదితరులు ఉన్నారు.

## శివాలయంలో శివ స్వాములకు అన్న ప్రసాదం

**ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త.**



ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శుక్రవారం నాడు శివదీక్ష నిర్వహించిన వారికి శుక్రవారం నాడు తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొసనా అబ్బయ్య అలివేలు, కుమారులు నాగరాజ్ సతీష్ ఆధ్వర్యంలో అన్నదానం భిక్ష పెట్టారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి అయోధ్య సుమలత నరసింహ సోమేశ్ నర్సిరెడ్డి శ్రీశైలం భాగ్యలక్ష్మి ్మ శ్యామ విజయ్ ఉపేందర్ పురుషోత్తం రాచమల్ల సాయి తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

**మోత్కూరు), ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**

మోత్కూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శనివారం మధ్యాహ్నం 1 గంటలకు నిర్వహించనున్న బైక్ ర్యాలీలో పార్టీ ప్రతి కార్యకర్త తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ టీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి నీవూరి ధర్మేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ బైక్ ర్యాలీ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఓటరు వరకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చెప్పుకోదగ్గ అభివృద్ధి ఏమీ చేయలేకపోయిందని విమర్శించారు. మోత్కూరు మున్సిపాలిటీని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించే సామర్థ్యం బిఆర్ఎస్ అభ్యర్థులకే ఉందని స్పష్టం చేశారు. అందుకే ప్రతి కార్యకర్త ఈ ర్యాలీలో పాల్గొని బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును ఖాయం చేయాలని కోరారు. ఈ బైక్ ర్యాలీలో మాజీ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొననున్నట్లు



తెలిపారు. ఈ సమావేశంలో మండల, పట్టణ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం రెడ్డి, చిప్పరపల్లి మహేంద్ర, రాష్ట్ర నాయకులు రచ్చ లక్ష్మీ   మనరసింహా రెడ్డి, సీపీఎం నాయకులు పట్టూరి బాలరాజు, బొల్లు యాదగిరి, మోత్కూర్, అడ్డగూడూరు సీపీఎం మండల కార్యదర్శులు గుండు వెంకట నర్సు, బుర్ర అనిల్, అడ్డగూడూరు మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి గజ్జి మల్లేష్, పానుగుల విష్ణు, పూలపల్లి జనార్ధన్ రెడ్డి, వెలుగు సోమయ్య ఎలేందర్, బండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చందుపట్ల ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన రెవెన్యూ అధికారి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:**

విద్యార్థులు రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ అన్నారు. శుక్రవారం భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో విద్యార్థుల హాజరు, బోధన విధానం, పరీక్షల సన్నద్ధత పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖ్యంగా ఖి సి ఖి ఖికేటగిరీ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రణాళికాబద్ధంగా చదవాలని, వెనుకబడిన



సబ్జెక్టులను ప్రతిరోజు ఒకటికి రెండుసార్లు చదవాలని సూచించారు. కష్టపడి చదివితే మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించవచ్చని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు సి క్యాటగిరి విద్యార్థుల పై మరింత దృష్టి పెట్టి ఫలితాలను మెరుగుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లను పూర్తి చేయాలి



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లను డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు గురిచేయకుండా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా కట్టుదిట్టమైన చర్యలు అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, రాష్ట్ర డీఐజీ మహేష్ భగవత్‌లతో కలిసి మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ఉమ్మడి నల్గొండ, నిజామాబాద్ జిల్లాల జనరల్ అబ్జర్వర్లు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాణి కుముదిని మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రజల విశ్వాసాన్ని చాటే విధంగా సాగాలని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడా ఎలాంటి పక్షపాతం, అక్రమాలకు తావు లేకుండా పటిష్ట పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ల ద్వారా ఎన్నికల నిర్వహణను నిత్యం పర్యవేక్షి   ంచనున్నట్లు వెల్లడించారు. ఓటర్లకు డబ్బు, మద్యం పంపిణీపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తున్నామని, ఇందుకోసం ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు 24 గంటల పాటు పనిచేస్తాయని పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాన్ని అరికట్టేందుకు ప్రత్యేక సెల్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డీఐజీ మహేష్ భగవత్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజు, ఫలితాల రోజున సమస్యాత్మకంగా గుర్తించిన ప్రాంతాల్లో అదనపు బలగాలను6 మోహరించనున్నట్లు వెల్లడించారు. రౌడీషీట్ నమోదైన వ్యక్తులు, పాత నేరచరిత్ర ఉన్నవారిపై ముందస్తు చర్యలు చేపట్టామని, షాడో టీమ్‌ల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతోందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ జిల్లాలో ఆరు మున్సిపాలిటీల పరిధిలో 104 వార్డులకు గాను 212 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో సమస్యాత్మకంగా గుర్తించిన కేంద్రాల వద్ద అదనపు పోలీసు బందోబస్తు, వెబ్‌కాస్టింగ్ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. పోలింగ్ సిబ్బందికి విస్తృత స్థాయిలో శిక్షణ ఇవ్వడంతో పాటు మాక్ పోలింగ్ నిర్వహించినట్లు వివరించారు. జిల్లా ఎస్పీ అక్షాంశ యాదవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా బలమైన భద్రతా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు అందుబాటులో ఉంటాయని, ఏ చిన్న సమస్య తలెత్తినా తక్షణమే స్పందించేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల పరిశీలకురాలు గౌతమి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో పాటు రెవెన్యూ, పోలీస్, ఎన్నికల శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## ముందు వాహనాన్ని ఢీ కోట్టిన ఆర్టీసీ బస్సు

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 06ప్రభాతవార్త**

మండలంలోని కొత్తగూడెం సమీపంలో, అద్దంకి, నార్కెట్ పల్లి రహదారి పై, నల్లగొండ నుంచి మిర్యాలగూడ వైపు వెళుతున్న నల్లగొండ డిపో కు చెందిన, టీజీ 05 యూ 0563 అను నంబర్ గల ఎలక్ట్రికల్ బస్సు డ్రైవర్ అజాగ్రత గా, ముందు వెళుతున్న వాహనాలను ఓవర్ టేక్ చేసే క్రమంలో, ముందు వెళుతున్న డీసీఎం వాహనాన్ని డికోట్టడం తో, అదే డీసీఎం రోడ్డు పక్కకు ఆపి ఉన్న, టీఎస్ 07 జెఆర్ 4051నంబర్ గల వాహనాన్ని డికోట్టడంతో తృటిలో ప్రమాదం తప్పిందని, కారు ఓ పక్క డామేజ్ అయ్యిందని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను పరిశీలించి, కారణమైన బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.
ొన్నారు.

## ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నూతన ప్రజాప్రతినిధులకు సన్మానం

**ధర్మసాగర్ ఫిబ్రవరి 6( ప్రభాతవార్త ):**



ఎంఆర్‌పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ధర్మసాగర్ సర్పంచ్ గా ఎన్నికైన మాచర్ల జ్యోతి ఏలియా, వార్డు సభ్యులకు సన్మాన మహోత్సవం గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మాజీ పొలిట్‌బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా దయాకర్ మాదిగ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు జెండాలు పక్కనబెట్టి ధర్మసాగర్ గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతినెల గ్రామసభలు నిర్వహించి గ్రామ సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ఎంఆర్‌పీఎస్ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొర్రా బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి కుమ్మరి రాజన్న మాదిగ ఎం ఈ ఎఫ్ జాతీయ నాయకులు గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి సోంపల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొట్టే శంకర్ మాదిగ మండల నాయకులు తాటికాయల అశోక్ ఎం ఆర్ పి ఎస్ మండల నాయకులు తాటికాయల శంకర్ ఎం ఆర్ పి ఎస్ మండల నాయకులు చిలుక రాజు ఎం ఆర్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నిమ్మ సుదర్శన్ రెడ్డి బీజేపీ సినియర్ నాయకులు బొడ్డు ప్రదీప్ కుమార్ వరంగల్ మార్కెట్ డైరెక్టర్ కూనూర్ రాజు మాజీ సర్పంచ్ రొండి రాజు మాజీ ఎంపీటీసీ కొలిపాక రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొడ్డు చిన్న ప్రభుదాస్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పుట్ట ప్రదీప్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొడ్డు సురేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొడ్డు రమణాకర్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బొడ్డు ప్రభుదేవ్ బిఆర్ఎస్ మండల నాయకులు బొడ్డు వంశీ బి ఆర్ ఎస్ యూత్ నాయకులు, యూత్ నాయకులు నక్క సిద్దు బొడ్డు క్రాంతి రనదేవ్ యూత్ నాయకులు బన్నీ, రజినీకాంత్ అక్షయ్ జాలిగాపు శ్యామ్ యోహాను కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలు సీజ్

**నూతనకల్... ఫిబ్రవరి 06 ప్రభాతవార్త..**

. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక లారీలను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం బాచన బోయిన యాదయ్య తన రెండు లారీలతో భద్రాచలం నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా హైదరాబాదుకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా శుక్రవారం ఎర్ర పహాడ్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు లారీలను పట్టుకొని సీజ్ చేసి నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు



## నంది అవార్డు అందుకున్న అర్చకునికి సన్మానం

**హుజూర్ నగర్ రూరల్,ఫిబ్రవరి 06,ప్రభాతవార్త:**



బూరుగడ్డ గ్రామంలోని శ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులైన శ్రీ ముడుంబై హరీష్ కుమారాచార్యులకు ఇటీవల హైదరాబాద్ లోని ప్రసిద్ధ రుద్ర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రధాన అర్చక విభాగంలో ఉత్తమ ప్రధాన అర్చకునిగా ఎన్నికై నంది అవార్డు అందుకున్నారు. శుక్రవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అర్చకులు హరీష్ కుమారాచార్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి హరీష్ కుమారా చార్యుల కుటుంబం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. గ్రామానికి చెందిన అర్చకునికి అవార్డు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యరగాని రాధనాగరాజు ,ఉప సర్పంచ్ గడ్డం నాగయ్య ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యరగాని బిక్షం, యరగాని గురవయ్య, మేకపోతుల వెంకయ్య, బత్తిని వీరబాబు, యరగాని గోపి, గువ్వల ఆంజనేయులు, సోమగాని ఉపేంద్ర నాగేశ్వరరావు , యరగాని మట్టపల్లి ,బత్తిని వెంకన్న,గువ్వల నాగేంద్ర ,రాగం నాగయ్య ,మాడుగుల శేఖర్ ,గూడెపు నాగలింగం, యరగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అవసరం ఉన్న రైతులు మాత్రమే యాప్‌లో యూరియా బుకింగ్ చేసుకోవాలి

**పాలకవీడు ఫిబ్రవరి,6, ప్రభాతవార్త**



పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ పాలకవీడు గ్రామాలలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి నూతన ఫర్టిలైజర్ యాప్ ఏ విధంగా పనిచేస్తుందో రైతులకు తగు సూచ నలు ఇచ్చారు, జిల్లాలో యూరియా కొరత లేదు మరియు సరిపోను యూ రియా నిలువలు ఉన్నాయి కాబట్టి ఎవరికైతే అవసరం ఉంటుందో ఆ రైతులు యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని తెచ్చుకోగలరని తెలిపారు. సూర్యా పేట జిల్లా వ్యాప్తంగా ఎక్కడ నుంచి అయినా రైతులు యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు అని తెలిపారు. యూరియా యాప్ కి సంబంధించి ఫోన్ నెంబర్ లింకు లేకుండా ఉన్నట్టయితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్ర దించి అప్డేట్ చేసుకోవాల్సిందిగా అన్నారు. మోతాదుకు మించి యూరియాని వాడినట్లయితే అనారోగ్య సమస్యలు వస్తాయని రైతులకు తెలియ చేశారు. కాబట్టి వ్యవసాయ యూనివర్సిటీ సూచనలకు అనుగుణంగా ఎంత యూరియా అవసరం ఉంటుందో అంతే మోతాదులో వాడాలి అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పి గోపి, వై శ్రీకాంత్, మరియు రైతులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 06, ప్రభాత వార్త :**

ఫిబ్రవరి 11న జరిగే హుజూర్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఏర్పాటుచేసిన పోలిం గ్ కేంద్రాలను తహసిల్దార్ బండ కవిత, ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ బి శ్రీని వాస్ లు శుక్రవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో మొత్తం 28 వార్డులలో 56 పోలింగ్ కేంద్రాలను మొదట ఏర్పాటు చేశామని 3 వ వార్డు ఎన్నిక ఏకగ్రీవం అయినందున ప్రస్తుతం 54 పోలింగ్ కేంద్రాలలో ఎన్నిక జరుగుతుందని తెలిపా రు. ఈ పోలింగ్ కేంద్రాల లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నిక ఉదయం ఏడు గంటల నుంచి 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అందుకోసం పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి జిల్లా ఎన్నికల అధి కారి కలెక్టర్ పర్యవేక్షణలో ఇప్ప టికే శిక్షణ నిర్వహించి వారిని పూర్తిస్థాయి లో నియామకం చేసినట్లు తెలిపారు

## నాడు మిత్రులు నేడు ప్రత్యర్థులు

**నేరేడుచర్ల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపల్ గతఎన్నికల లో మిత్రపక్ష పార్టీలుగా ఉండి నేడు ప్రత్యర్థి పార్టీలుగా పోటీ చేస్తున్నారు, 2020 సంవత్సరంలో నేరేడుచర్ల మున్సిపాలిటీకి జరిగిన మొదటి సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, సిపిఐఎం పార్టీలు మిత్రపక్ష లుగా పోటీ చేశారు, బి ఆర్ఎస్ పార్టీ ఒంటరిగా 15 స్థానాల లో పోటీ చేయగా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తెలుగుదేశం పార్టీ మద్దతు తెలుపగా, బి ఆర్ఎస్ పార్టీ సిపిఐ ఎం మద్దతు ప్రకటించగా జనసేన పార్టీ బిఆర్ఎస్ మద్దతుతో 14 వ వార్డులో పోటీ చేస్తున్నారు, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 15 వార్డులలో, బి ఆర్ఎస్14 వార్డులలో, బిజెపి 15 వార్డులలో, సిపిఐ ఎం 2 వార్డులలో, జనసేన ఒక వార్డులో, స్వతంత్ర అభ్యర్థులు 7వార్డుల లో పోటీ చేస్తున్నారు

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు

**హుజూర్ నగర్ సిఐ చరమందరాజు**



**నేరేడుచర్ల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హుజూర్ నగర్ సిఐ చర మందరాజు అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం శుక్రవారం సాయంత్రం నేరేడుచర్ల పట్టణంలో వీధి వీధినా పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా పటిష్ట పోలీసు భద్రత ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమల లో ఉన్నందున గుంపులు గుంపులుగా తిరగరా దన్నారు. ఎన్నికల ప్రచారానికి ఉపయోగించే వాహనాలకు ఖచ్చితంగా అనుమతి పత్రాలు పొందాలన్నారు. సాయంత్రం ఐదు తర్వాత ఎటువంటి ప్రచారాలు నిర్వహించరాదని ఎవరైనా చట్టాలని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కవాతులో నేరేడుచర్ల పాలకవీడు గరిడేపల్లి ఎస్సైలు రవీందర్, లక్ష్మీనరసయ్య, నరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి ధ్యేయంగా సంఘ బంధాలు

**మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్**

**గరిడేపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** గ్రామాలలో మహిళల అభివృద్ధి కోసం సందర్భంగా కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని పరెడ్డిగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పది లక్షలతో నిర్మిస్తున్న సంఘ బంధం నూతన భవన నిర్మాణ పనులను శుక్రవారం ఆయన స్థానిక సర్పంచి కేతేపల్లి నరసయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమభావన సంఘాల్లో ఉన్న మహిళలకు సమావేశాలు నిర్వహించుకునేందుకు ఈ సంఘ బంధాల నూతన భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద గ్రామపంచాయతీ పరిధిలో స్థలాన్ని అందిస్తే నూతన భవన నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ భవనాల నిర్మాణం పూర్తయితే ఒక గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సమభావన సంఘాల మహిళలందరూ ఆ భవనంలో సమావేశాలు నిర్వహించుకుని కార్యక్రమాలు చేపట్టవచ్చని తెలిపారు. మహిళల కోసం సంఘ బంధాల నూతన భవనాలను నిర్మించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పరెడ్డిగూడెం గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**రాయినిగూడెం గ్రామంలో......**మండల పరిధిలోని రాయని గూడెం గ్రామంలో పది లక్షలతో నిర్మించి సంఘ బంధం నూతన భవన నిర్మాణ పనులను శుక్రవారం గ్రామ సర్పంచి గుండు ంా వ ా ం జి గౌ డ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అందించి ప్రతి పథకాన్ని



సంభావన సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, పంచాయతీ రాజ్ ఏ ఈ కళ్యాణ్, ఏపీఓ సురేష్, ఏపిఎం అజయ్, పంచాయతీ సెక్రటరీ సునీత, ఉప సర్పంచ్ పిడమర్తి నాగరాజు, మాజీ ఎంపీటీసీ బల్దూరు సందీప్, మాజీ సర్పంచ్ కడప దేవదానం, వార్డు సభ్యులు బాబు, గురవయ్య, కరుణాకర్, రాజు, శ్రీకాంత్, ఉషారాణి, డాక్టర్ సుష్మ, అన్నపూర్ణ, అంజమ్మ, నరేష్, అంజయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## రామాలయ హుండీ లెక్కింపు

**రూ 1,01,993 ల ఆదాయం**

**హుజూర్నగర్ టౌన్, ఫిబ్రవరి 06, ప్రభాత వార్త:** హుజూర్ నగర్ పట్టణ పరిధి లోని శ్రీ ఫణిగిరి శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థాన బ్రహ్మో త్సవాల ముగియగా ఆలయ అధికారులు, అర్చకులు, ప్రము ఖులు హుండీలను తెరిచి లెక్కిం చగా రూ 1,01,993 లు ఆదా యం వచ్చినట్లు ఆలయకార్య ని ర్వహణాధికారి గుజ్జుల కొండా రెడ్డి శుక్రవారం తెలిపారు. గత సంవ త్సరం ఇదే బ్రహ్మోత్సవా లకు రూ. 53,535 లు రాగా ఈ ఏడాది రూ 48,458 లు ఆదాయం అదనంగా పెరిగింద ని తెలిపారు. ఈ కార్యక్రమము లో స్థానాచార్యులు ముడుంబ శ్రీనివాసాచార్యులు, జగన్నాథ చార్యులు, వెంకట ప్రసాద్, మోహన్, అర్చకులు నరగిరి నా ధుని నరసింహచార్యులు, భాస్కరాచార్యులు, మురళీకృష్ణ మాచార్యులు, దేవాలయ ప్రము ఖులు కోటా సూర్య ప్రకాష్ రా వు, పొనుగుబాటి అశోక్ కుమా ర్, కత్తి రామకృష్ణ, రామిశెట్టి రా ము తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరణ

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**

హుజూర్ నగర్ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి, పార్టీ నిర్ణయించిన మున్సిపల్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేస్తూ పార్టీ నిర్ణయాన్ని ధిక్క రించిన పలువురిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు గుడిపాటి నర సయ్య శుక్రవారం ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన వారిలో ఒకటో వార్డు నుంచి తమ్మిశెట్టి రాము, 8వ వార్డు కు చెందిన రాయల వెంకటేశ్వర్లు, 12వ వార్డుకు చెందిన అమరవరపు ప్రవీణ్, రణబోతు రామిరెడ్డి, 14 వార్డ్ కి చెందిన దగ్గుబాటి బాబు రావు, అలాగే 19వ వార్డు కు చెందిన వల్లపుదాసు కృష్ణ, సైదా మేస్త్రి, 20వ వార్డుకు చెందిన చింతకాయల రాము లు ఉన్న ట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల ని ఈ సందర్భంగా ఆయన హుజూర్ నగర్ మున్సిపాలిటీ కి చెందిన పార్టీ నాయకులను కార్యకర్తలను అయన కోరారు

## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించాలి



**హుజూర్ నగర్ క్రైమ్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కు చెందిన మహిళా యువ న్యాయవాది స్వప్న హత్యను ఖండిస్తూ విధుల బహిష్కరణ, నిరసన కార్యక్రమాలు చేపట్టిన న్యాయవాదులు రెండవ రోజు శుక్రవారం కూడా తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. హత్యా నిందితులను వెంటనే అరెస్టు చేయాలని విధి నిర్వహణలో అలసత్వం వహించిన పోలీస్ అధికారులపై కూడా తగు చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు పర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా తమ ఆందోళనలను ఉధృతం చేస్తామని న్యాయవాదులు హెచ్చరించారు. అంతకుముందు న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ తీర్మాన కాపీలను అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, నట్టే సత్యనారాయణ, కమతం నాగార్జున, ఉప్పల గోపాలకృష్ణ మూర్తి, కొట్టు సురేష్, చక్రాల వెంకటేశ్వర్లు, రామలక్ష్మారెడ్డి, శ్రీను నాయక్, శంకర్ నాయక్, సాముల సురేందర్ రెడ్డి, పచ్చిపాల గురుమూర్తి, అడవి రాముడు, శివకృష్ణ యాదవ్, రామారావు పాల్గొన్నారు.

## నేడు సోమప్ప జాతరపై సమీక్ష సమావేశం

**నేరేడుచర్ల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** నేరేడుచర్ల మండలంలోని చారిత్రాత్మక సోమప్ప దేవాలయంలో ఈనెల 15న శివరాత్రి మహోత్సవాల సందర్భంగా ఈనెల 7న శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులు, దేవాదాయ శాఖ మేనేజర్ మృత్యుంజయ శాస్త్రి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణలో శుక్రవారం సాయంత్రం తెలిపారు, సకాలంలో ఆయా శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## దేశ వ్యాప్తపు సమ్మెను విజయవంతం చేయండి

**తుంగతుర్తి . ఫిబ్రవరి 6. ప్రభాతవార్త.**

12న జరిగే దేశవ్యాప్తపు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టి యు సి ఐ డివిజన్ అధ్యక్షులు దర్శనం రమేష్ అన్నారు .శుక్రవారం మండల పరిధిలోని సంగెం లో గ్రామంలో జరిగిన టి యు సి ఐ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కార్మిక హక్కులను హరించి వేసే నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 3లక్షల కోట్ల రూపాయలు అవసరం కాగా కేవలం 95 వేల కోట్ల రూపాయలని బడ్జెట్లో కేటాయించడం హాస్యాస్పదమన్నారు . ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని కుట్రలో భాగమని అన్నారు ఉపాధి హామీ కార్మికులకు పని దినాలు పెంచుతామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం గ్రామీణ వ్యవసాయ కార్మికులను మోసం చేయడమేనని ఆరోపించారు .పథకం పేరు మారుస్తామని చెప్పి కార్మికుల పొట్ట కొట్టడం హేయమైన చర్య అన్నారు. బడ్జెట్లో కేటాయించిన నిధులు



ప్రస్తుతం చెల్లింపులకు సరిపోతాయని 120 పని దినాలకు డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బిజెపి మతోన్మాద పాలనను మెడలు వంచేందుకు దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా కమిటీ సభ్యులు చెడుపాక రవి, ఏష మల్ల సుధాకర్ ,తురక నాగరాజు ,చెడుపాక వెంకన్న ,నాగయ్య ,,శ్రీను ,బాలరాజు ,వెంకన్న ,పీర్ల మల్లమ్మ ,మల్లయ్య ,నర్సి రెడ్డి ,సోమయ్య, ఆనందం ,అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**నూతనకల్.. ఫిబ్రవరి 06 ప్రభాతవార్త.**

..మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని లీబివిలినిలీ నిధులతోటి 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న లీబీబి భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళలు తమ సంఘాల సమావేశాలు నిర్వహించుకోవడానికి, శిక్షణ కార్యక్రమాలు చేపట్టడానికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, త్వరితగతిన భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని



హామీ ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే గ్రామాభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి వార్డు సభ్యులు ఉప్పుల వీరు యాదవ్ గ్రోవర్ధన్ ఏటీఎం వెంకట్ రెడ్డి విలేజ్ ఆర్గనైజేషన్ (జువీ) ప్రతినిధులు మరియు స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**నూతనకల్... ఫిబ్రవరి 06 ప్రభాతవార్త..**



పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీడీవో సునీత అన్నారు గురువారం మండల పరిధిలోని పెద్ద నేమిలా గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు తీసుకొని వారిపై ప్రత్యేక శ్రద్ధతో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు అనంతరం ఉపాధి హామీ పనులను పరిశీలించి నర్సరీలో బ్యాక్ ఫిల్లింగ్ పరిశీలించారు కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అర్వపల్లిలో నిక్షయ శిబిరంలో ఎక్స్‌రే సహా వైద్య పరీక్షలు

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 06 (ప్రభాత వార్త):**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అర్వపల్లి ఆధ్వర్యంలో అర్వపల్లి గ్రామంలో ప్రత్యేక నిక్షయ శివిర్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. నగేష్ టిబి వ్యాధి లక్షణాలు, సంక్రమణ విధానం, నివారణ చర్యలు, చికిత్సా విధానం మరియు రోగులు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. 60 ఏళ్లు పైబడిన మధుమేహ రోగులు, టిబి లక్షణాలు ఉన్నవారు, గతంలో టిబి వచ్చిన వారు, టిబి రోగుల కుటుంబ సభ్యులు, ధూమపానం !! మద్యపానం చేసే వారు, తీలీ। 18.5 కంటే తక్కువగా ఉన్న పోషకాహార లోపం ఉన్న 10 మందిని గుర్తించి వారి నుంచి కఫ నమూనాలు సేకరించి సిబిఎన్ఏఎటి ల్యాబ్‌కు పంపించారు. అలాగే మొత్తం 105 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు. తేమడ పరీక్షలో క్షయవ్యాధి నిర్ధారణైన వారికి ప్రభుత్వం అందించే ఆరు నెలల ఉచిత మందులు అర్వపల్లి పీఎచ్‌సీ ద్వారా అందజేస్తామని డాక్టర్ బి. నగేష్ తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బిచ్చు నాయక్, టీబి నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, డిఆర్టీబి కోఆర్డినేటర్ ప్రసాద్, ఎక్స్ రే టెక్నీషియన్ మాధవరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీలు వాణి, వస్రిత, హెల్త్ అసిస్టెంట్స్ గిరిజ, ఆశా కార్యకర్తలు అరుణ, రామతార, జయమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో ఘనంగా పొన్నోత్సవం

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 06 (ప్రభాతవార్త):**



శ్రీ యోగానంద లక్ష్మీ మ్నరసింహస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా పొన్నోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నచెట్టు పై స్వామి, అమ్మవారుల విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక అలంకరణలతో ఊరేగింపు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, కమిటీ సభ్యుడు జర్రిపోతుల సోమయ్య, అర్చకులు రాంబాబు, ఆనంద్, పవన్, వెంకట నరసింహ చార్యులు, వరద చార్యులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం గ్రామంలో పారిశుధ్య అవగాహన సమావేశం

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 06 (ప్రభాత వార్త):**



రామన్నగూడెం గ్రామంలో సర్పంచ్ కర్నాటి వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన పారిశుధ్య కమిటీ సమావేశంలో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డ్రై డే అమలు, ఆయిల్ బాల్ వినియోగం, డ్రైనేజీ శుభ్రత, లీకేజీల నివారణ, వాటర్ క్లోరినేషన్ పద్ధతి, బ్లీచింగ్ పౌడర్ సరైన మోతాదు, అవసరమైన పిపిఎం స్థాయి, లాక్ మెయింటెనెన్స్ వంటి అంశాలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. సమావేశంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, ఉపసర్పంచ్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఏఎన్ఎం గిరిజ, వార్డు సభ్యులు మాగి మీనాక్షి , మర్రి లతీఫ్, గంట రవి, ముచ్చపోతుల సరిత, రామక్రిష్ణ, తవిటి సైదులు, తవిటి శారద, నాగరాజు, ముధావత్ తనేష్, స్రవంతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## పటిక, బెల్లం పట్టివేత

**మోతే, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**



..ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ బి. సంతోష్ ఆదేశాల మేరకు నల్గొండ ఎన్ఫోర్స్మెంట్ టీం మోతె మండల మండలం లోని గోల్ తండాలో గురువారం రాత్రి దాడులు నిర్వహించింది. నాటు సారాయి తయారీకి అవసరమైన ముడి పదార్థాలైన బెల్లం, పటికను అక్రమంగా నిల్వ చేసి విక్రయాలు కొనసాగిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఈ దాడులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో గుగులోతు రవీందర్ ఇంటి వద్ద నుంచి 250 కేజీల పటిక, 60 కేజీల బెల్లం, 5 లీటర్ల నాటు సారాయిను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు, ఎస్సై పి. గోపాల్ రావు, హెడ్ కానిస్టేబుల్ అఫ్సర్‌తో పాటు సిబ్బంది బ్రహ్మం, రమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని కాపాడాలి

**ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 6 ప్రభాత వార్త.**

. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని కాపాడాలని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్ సమావేశాలలో విద్యకు 35నిధులు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి కూరెళ్ళరమేష్ మాదిగ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈరోజు ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిధులు సకాలం రాక అలాగే ఉపాధ్యాయుల కొరత ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సరిగా లేక విద్యార్థులు ప్రైవేటు విద్యాసంస్థల వైపు ముగ్గు చూపుతున్నారు కావున అందుకు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఉపాధ్యాయుల కొరత లేకుండా చూచి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తిచేశారు



## అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామిక గొంతులను నొక్కాలని చూడడం దారుణం

**కొత్తగూడ ఫిబ్రవరి 06 ప్రభాత వార్త**

: ప్రజాస్వామ్యాన్ని 7వ గ్యారెంటీగా ఇస్తానని నమ్మబలికి అక్రమ అరెస్టులను చేపించడమే కాంగ్రెస్ మార్క్ ప్రజాపాలననా అని పీ డీ ఎస్ యు మండల అధ్యక్షులు, కార్యదర్శిలు బి విష్ణు, వినయ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పిడిఎస్యు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ మునిసిపాలిటీలో విప్లవ పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పోటీలో ఉండ గా ఆకుల పాపన్న 7వ వార్డులో, కామ్రేడ్ ఆకుల అరుణ 24 వ వార్డులో పోటీలో ఉన్నారు. గతంలో 3సార్లు కామ్రేడ్ ఆకుల పాపన్న ఇదే డివిజన్ నుంచి పోటీ చేసి కార్పొరేటర్ గా గెలుపొందారు. ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీని గెలిపించాలని విప్లవ విద్యార్థి సంఘం పీ డీ ఎస్ యు తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. పోలీసులు ఇలా అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామిక గొంతులను నొక్కాలని చూడడం దారుణం అన్నారు. అరెస్టు చేసిన రాజేశ్వర్ ను విడుదల చేయాలని పీ డీ ఎస్ యు మహబూబాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు.

# ఉపాధిని ఊడ్చేసినా.. విలీనం

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా గల్లంతు**

**పంచాయతీ హక్కులు తుడ్చివేతలు**

**ఉపాధి హామీకి తాళం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:పట్టణీకరణ పేరిట తీసుకున్న నిర్ణయాలు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని విలీన గ్రామాలకు శాపంగా మారాయి. నూతన మున్సిపాలిటీల ఏర్పాటు క్రమంలో 36 గ్రామాలను పట్టణాల్లో విలీనం చేయడంతో గ్రామీణ పేదలకు అండగా నిలిచిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా (ఉపాధి హామీ పథకం) పూర్తిగా నిలిచిపోయింది. అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన విలీనం, వాస్తవంగా ఉపాధిని ఊడ్చేసిందన్న ఆరోపణలు ప్రజల్లో తీవ్రంగా వినిపిస్తున్నాయి.గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్నంతకాలం చెరువుల పునరుద్ధరణ, మట్టి పనులు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, పల్లె ప్రకృతి వనాలు వంటి పనులు ఉపాధి హామీ ద్వారా సాగేవి. మున్సిపాలిటీ పరిధిలోకి వెళ్లిన వెంటనే ఈ పనులన్నీ ఆగిపోయాయి. ఫలితంగా వేలాది కూలీలకు దక్కే వంద రోజుల ఉపాధి ఒక్కసారిగా మాయమైంది.విలీనంతో పంచాయతీ వ్యవస్థ రద్దు కావడం ప్రజాస్వామ్య హక్కులపై కూడా తీవ్ర ప్రభావం చూపింది. గ్రామసభలు, ప్రజల భాగస్వామ్యం, పనులపై స్థానిక నిర్ణయాధికారం పూర్తిగా కోల్పోయారు. దీంతో పంచాయతీ హక్కుల తుడిచివేతపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.పట్టణ హోదా వచ్చినప్పటికీ, పట్టణాలకు ఉండే పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు మాత్రం విలీన గ్రామాలకు అందడం లేదు. మరోవైపు గ్రామీణ పథకాలు అమలుకాకపోవడంతో ఈ గ్రామాలు గ్రామం కాదు ,పట్టణం కాదు అనే మధ్యస్థితిలో చిక్కుకున్నాయి. మున్సిపల్ పనుల్లో కాంట్రాక్టర్ల ఆధిపత్యం వల్ల స్థానికులకు ఉపాధి దక్కడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఉపాధి లేకపోవడంతో యువత, మధ్య వయస్కులు హైదరాబాద్, బొంబాయి మద్రాస్ ,విజయవాడ, బెంగళూరు వంటి పట్టణాలకు వలస వెళ్తున్నారు. కొన్ని గ్రామాల్లో పగటిపూట ఇళ్లు ఖాళీగా మారి, వృద్ధులు మాత్రమే మిగిలే పరిస్థితి కనిపిస్తోంది. గ్రామీణ సామాజిక నిర్మాణం క్రమంగా కూలిపోతోందని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం విలీనంతో మౌలిక సదుపాయాలు, జీవన ప్రమాణాల పెరుగుదల సాధిస్తామని ప్రకటించినప్పటికీ, ఆ లక్ష్యాలు ఇప్పటికీ కాగితాలకే పరిమితమయ్యాయని ప్రజలు విమర్శిస్తున్నారు. ఉపాధి హామీకి ప్రత్యామ్నాయంగా మున్సిపాలిటీ స్థాయిలో ఎలాంటి ఉపాధి పథకాలు అమలు చేయకపోవడం తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది.గ్రామాలను పట్టణాల్లో కలిపారు, కానీ ప్రజల జీవితాలను అభివృద్ధితో కలపలేకపోయారు.విలీనంతో హోదా వచ్చింది,కానీ ఉపాధి పోయింది. ఇదిలా ఉంటే ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన హాలియా, నందికొండ ,చండూరు, చిట్యాల, చౌటుప్పల్, నేరేడుచర్ల, మోత్కూరు, తిరుమలగిరి ,ఆలేరు, బూధన్ పోచంపల్లి మున్సిపాలిటీల్లో సుమారుగా 36 గ్రామపంచాయతీలను విలీనం చేశారు. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో గతంలో ఒకే ఒక మున్సిపాలిటీ అయిన భువనగిరి ఉంటే దానికి అదనంగా గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మోత్కూరు, ఆలేరు, పోచంపల్లి, చౌటుప్పల్ ,యాదగిరిగుట్ట మేజర్ గ్రామపంచాయతీలను నూతన మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేస్తూ పచ్చ జెండా ఊపింది. నూతనంగా ఏర్పాటుచేసిన మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో బుజలాపురం ,మోత్కూరు, కొండగడప, పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పోచంపల్లి, ముక్తాపురం, రేవనపల్లి యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో యాదగిరిగుట్ట, పెద్దిరెడ్డిగూడెం ,పాతగుట్ట, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఆలేరు, బహదూర్ పేట ,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో చౌటుప్పల్, లక్కారం, తంగడపల్లి, తాళ్ల సింగారం, లింగోజిగూడెం అనే గ్రామ పంచాయతీలను విలీనం చేశారు.

**చట్టం ఏమంటోంది.. అమలు ఎలా ఉంది?.**

..ఉపాధి హామీ చట్టం గ్రామ పంచాయతీ పరిధిలోనే అమలుకు రూపకల్పన చేయబడింది. మున్సిపాలిటీ పరిధిలోకి వెళ్లిన వెంటనే ఆ చట్టం అమలు సాంకేతికంగా నిలిచిపోతుంది. కానీ విలీన గ్రామాలు పట్టణ స్వరూపం పూర్తిగా సంతరించుకోకముందే గ్రామీణ హక్కులు కోల్పోవడం వల్ల ప్రజలు రెండు వ్యవస్థల మధ్య ఇరుక్కున్నారు. ఇది చట్టపరంగా కూడా పునఃసమీక్ష అవసరమని నిపుణులు చెబుతున్నారు.

**మార్గదర్శకాలు లేవు..**

గందరగోళమే మిగిలింది..విలీన గ్రామాల్లో ఉపాధి అంశంపై స్పష్టమైన మార్గదర్శకాలు ప్రభుత్వం జారీ చేయలేదు.ఉపాధి హామీ కొనసాగాలా? మున్సిపల్ పనుల్లో కూలీలను ఎలా తీసుకోవాలి? స్థానికులకు ఎంత శాతం ఉద్యోగాలు ఇవ్వాలి?ఈ ప్రశ్నలకు ఇప్పటికీ అధికారిక సమాధానాలు లేవు.

**రాజకీయ నిర్ణయం..**

సామాజిక ప్రభావం..పట్టణీకరణ రాజకీయంగా వేగంగా తీసుకున్న నిర్ణయంగా విమర్శలు ఉన్నాయి. కానీ దాని సామాజిక ప్రభావాలపై సమగ్ర అధ్యయనం జరగలేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అభివృద్ధి అనే మాట వినిపించింది కానీ ఉపాధి, పేదల జీవనం అనే అంశాలు పక్కకు నెట్టబడ్డాయన్న వాదన వినిపిస్తోంది.

**అధికార యంత్రాంగం స్పందన ఎక్క?**

...విలీన గ్రామాల ప్రజలు పలు మార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతులు ఇచ్చినా స్పష్టమైన చర్యలు కనిపించడంలేదని ఆరోపిస్తున్నారు. సమస్యపై శాఖల మధ్య బాధ్యత తేలకపోవడం వల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**యువతలో పెరుగుతున్న అసంతృప్తి..**

.ఉపాధి లేకపోవడంతో యువతలో నిరాశ, అసంతృప్తి పెరుగుతోంది. కొందరు పట్టణాలకు వలస వెళ్తుంటే, మరికొందరు పనిలేక గ్రామాల్లోనే నిరుద్యోగులుగా మిగులుతున్నారు. ఇది భవిష్యత్తులో సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.విలీనంతో పట్టణ హోదా వచ్చింది.కానీ గ్రామీణ భరోసా పోయింది...ఉపాధి లేకుండా అభివృద్ధి సాధ్యమా?ఈ ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చిందన్న అభిప్రాయం బలపడుతోంది.

## యూరియా యాప్ గందరగోళం

**ధర్మసాగర్ ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త**

):యూరియా ఎరువుల పంపిణీలో పారదర్శకత తీసుకురావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ రైతులకు ఉపయోగపడాల్సిన స్థితి పోయి ప్రస్తుతం తలనొప్పిగా మారుతోంది. యాప్ వినియోగంపై సరైన అవగాహన లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.యాప్ ఎలా ఉపయోగించాలి, నమోదు ప్రక్రియ ఏమిటి, సమస్యలు ఎదురైతే ఎవరిని సంప్రదించాలి వంటి అంశాలపై వ్యవసాయ అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం వల్ల రైతులు అయోమయానికి గురవుతున్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతులకు సాయం చేయాల్సిన రైతు వేదికలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. అధికారుల నిరక్ష్యంతో రైతులు గంటల తరబడి యూరియా కేంద్రాల వద్ద ఎదురు చూసినా యాప్‌కు సంబంధించిన సహాయం అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు రైతులు ముందుగానే యాప్‌లో బుకింగ్ చేసుకున్నప్పటికీ, సర్వర్ మొరాయించడంతో యూరియా పొందలేకపోతున్న పరిస్థితి నెలకొంది.నెట్‌వర్క్ సమస్యలు, సర్వర్ డౌన్ కావడం, టెక్నికల్ లోపాలు తరచూ ఎదురవుతున్నాయని రైతులు చెబుతున్నారు. యాప్ ద్వారా పారదర్శకత తీసుకురావాలన్న ప్రభుత్వ ఉద్దేశం మంచిదైనా, అమలు లోపాలు మరియు అధికారుల నిరక్ష్యం కారణంగా ఆ లక్ష్యం నెరవేరడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.కనీసం ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, రైతు వేదికలను చురుగ్గా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. లేకపోతే సాగు కాలంలో యూరియా కొరత మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మినీ కంటాత్మకురు జాతరలో హుండీ ఆదాయం రూ. 2,31,981లక్షలు!

**నడికుడ ఫిబ్రవరి 06(ప్రభాతవార్త**



):శ్రీ సమ్మక్కసారలమ్మ జాతర అనుబంధ జాతరగా పరిగణించే కంటాత్మకురు జాతర ఆదాయం ఇటీవల ముగిసిన ఈ జాతరకు సంబంధించి భక్తులు సమర్పించిన కానుకల శుక్రవారం లెక్కింపు చేశారు.కంటాత్మకురు సమ్మక్కసారలమ్మ ఆలయ హుండీల ద్వారా ఈసారి రూ. 2,31,981 లక్షల ఆదాయం సమకూరింది. గత జాతరతో పోలిస్తే ఈసారి ఆదాయం నాలుగువేల రూపాయల పైచిలుకు తగ్గడం విశేషం . భక్తులు కేవలం రూపాయిలే కాకుండా విదేశీ కరెన్సీని కూడా మొక్కులుగా చెల్లించారు. ఇందులో హుండీల ద్వారా అమెరికా కరెన్సీ నోటు లభ్యమయ్యాయి. నడికూడ మండలం కంటత్మకూరు గ్రామపంచాయతీ ఆవరణలో ఈ లెక్కింపు ప్రక్రియ జరిగింది. ఈ ఆదాయాన్ని శ్రీ సమ్మక్క సారలమ్మ కమిటీ చైర్మన్ మాడ ధనుంజయ సమక్షంలో లెక్కింపు పూర్తి చేశారు.ఈ జాతరకు భక్తుల తాకిడి తగ్గడం వల్ల రెండేళ్ల క్రితం జరిగిన జాతరలో రూ :2,36796 లక్షల రూపాయలు రాగా ఈ జాతరకు పోలిస్తే ఆదాయం రూ : 2,31981 లో కూడా రూ :4815 నాలుగు వేల ఎనిమిది వందల పదిహేను రూపాయలు రూపాయలు తగ్గాయని చైర్మన్ ధనుంజయ వెల్లడించారు.



## రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా క్యాలెండర్ ఎమ్మార్వో ఎంపీడీవో ఆవిష్కరణ.

**.నడికుడ,ఫిబ్రవరి 06(ప్రభత వార్త )**

:మండల కేంద్రంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో రాణి , ఎంపీడీవో రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారం కోసం సమితి నిరంతరం పోరాటం చేస్తుందని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా తమ కార్యాచరణ కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమితి నాయకులు వరికెల కిషన్ రావు బాబురావు, బాబురావు తో పాటు పలువురు రైతులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆహారపు అలవాట్ల పై అవగాహన పెంచేందుకే ఫుడ్ ఫెస్టివల్

**పరకాల ఫిబ్రవరి 6 (ప్రభాత వార్త)**

విద్యార్థులకు చదువుతోపాటు ఆహార అలవాట్లపై అవగాహన పెంచేందుకే ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధు అన్నారు. శుక్రవారం పాఠశాలలో హర్యానా ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. వివిధ రాష్ట్రాల విభిన్న సంస్కృతులు పరిచయం చేసే విధానాలు పాఠశాల విద్యార్థులు వేషధారణలతో ఆకట్టుకున్నారు. 17 రకాల హర్యానా ఫుడ్స్ విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించారు. హర్యానా వేసేదారణతో పాఠశాల విద్యార్థులు ప్రదర్శన లు ఎంతో ఆకట్టుకున్నాయి. హర్యానా భాషలో కవితలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మధు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారం పై అవగాహన కల్పించడానికి వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఫుడ్ ఫెస్టివల్ ఒక అద్భుతమైన వేదికని తెలిపారు.ప్రస్తుత కాలంలో విచ్చలవిడిగా కళ్లకు ఆకట్టుకునే, నోటికి రుచిని అందించే విధంగా ఉండే రంగురంగుల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి హానిచేస్తాయంటూ ఏ రకమైన ఆహార పదార్థాలను తింటే శరీరంలోని ఏ అవయవానికి ఉపయోగపడుతుందో విద్యార్థినులు వివరించారు. సంప్రదాయ వంటకాలే ఆరోగ్యదాయకం అన్నారు. విద్యార్థులకు జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలను ఏ ఆహారంలో ఏ విటమిన్లు ఉంటాయో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం సరళ, ఉపాధ్యాయులు అఫ్రిన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పులుకుర్తి గ్రామంలో నువ్వుల పంపిణి



**దామెర,ఫిబ్రవరి 6 ప్రభాత వార్త**

దామెర మండలంలోని పులుకుర్తి గ్రామంలో వ్యవసాయ కళాశాల వరంగల్ వారు మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కళాశాల దత్తత గ్రామం అయిన పులుకుర్తి గ్రామంలో 10 ఎకరాలకు నువ్వుల విత్తనాలు ఉచితంగా పది మంది రైతులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ శివకృష్ణ , ప్రొఫెసర్ నరేంద్ర మరియు రైతులు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ పెంచాల రాజు,కాశెట్టి లక్ష్మణ్, గోపు సతీష్, సముద్రాల రాజు, భూతం యుగేందర్ మరియు ఏఈఓ రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

## టౌన్ హాల్లో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 6, ప్రభాత వార్త :**



ఫిబ్రవరి 11న నిర్వహించే హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా వివిధ చోట్ల ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు సిబ్బందికి పట్టణం లోని టౌన్ హాల్ లో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ (ఫెసిలిటేషన్) కేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా సహాయక ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ బి శ్రీని వాస్ శుక్రవారం తెలిపారు. 3 వ వార్డు మినహాయించి 1 వార్డు నుంచి 28 వార్డుల వరకు, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఉద్యోగులు 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు తమ ఓటు హక్కును వినియో గించుకోవచ్చని తెలిపారు.

## డిండి ఐటిఐలో అప్రెంటిస్ మేళా

**డిండి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త,**

నల్లగొండ జిల్లా, నాగర్ కర్నూల్ జిల్లా డిండి పరిసర గ్రామీణ ప్రాంత యువతీ, యువకులు 18 సంవత్సరాల వయస్సు గల ఐ.టి.ఐ. చదువుకున్న నిరుద్యోగుల కొరకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా (పిఎం యన్ఏయం) ఈ నెల 9 వ తేదీని ఉదయం 10.00 గంటలకు నుండి డిండి ప్రభుత్వ ఐ.టి.ఐ. నందు అప్రెంటిస్ మేళాను నిర్వహిస్తున్నామని ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ వీరవల్లి రాధాకృష్ణ తెలిపారు. ఈ అప్రెంటిస్ మేళాలో పలు గుర్తింపు పొందిన కంపెనీలు పాల్గొంటాయని, అప్రెంటిస్ మేళాలో ఎంపికైన వారికి అప్రెంటిస్ యాక్ట్ ప్రకారము స్టైఫండ్ వుంటుందని, ఈ అప్రెంటిస్ మేళాకు వచ్చే అభ్యర్థులు వారి అప్రెంటిస్ రిజిస్ట్రేషన్ ప్రొఫైల్ సర్టిఫికెట్స్ జిరాక్స్ సెట్ తీసుకురావాలని సూచించారు. పూర్తి వివరముల కొరకు ఫోన్ నెంబర్ 9705182677 లో సంప్రదించాలని సూచించారు.

## టీజీ ఐసెట్ 2026 నోటిఫికేషన్ విడుదల

**మే 13 14 తేదీలలో పరీక్షలు**



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 06** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న టీజీ ఐసెట్ 2026 నోటిఫికేషను ఎం జి యు ఉపకులపతి, సెట్ చైర్మన్ ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్,కన్వీనర్ ఆచార్య అల్వాల రవిలతో కలిసి విడుదల చేశారు. ఫిబ్రవరి 12, 2026 నుండి మార్చ్ 16,2026 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసు కోవచ్చని కన్వీనర్ ఆచార్య అల్వాల రవి తెలిపారు. మే 13, 14 తేదీల్లో ఆన్లైన్ ద్వారా పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ డైరెక్టర్ మరియు టీజీ ఐసెట్ కో కన్వీనర్ డాక్టర్ మిర్యాల రమేష్, డా జక్క సురేష్ రెడ్డి, ఆచార్య సరిత, ఆచార్య శ్రీలక్ష్మి, డా సబీనా హెరాల్డ్, డా అనురాధ, డా లక్ష్మీ ప్రభ, డా ప్రవళిక, దామారం వెంకటరమణారెడ్డి, డా శ్వేత, డా జ్యోతి, డా స్వప్న, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన మేడారం హుండీల లెక్కింపు.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**

మేడారం జాతరలో భక్తులు వేసిన కానుకలకు సంబంధించిన హుండీలను హనుమకొండలోని కళ్యాణమండపంలో లెక్కింపు జరుగుతుంది. రెండవ రోజు 160 హుండీలు లెక్కింపు జరపగా వచ్చిన ఆదాయం మూడు కోట్ల 54 లక్షల 25 వేల 200 రూపాయలు గా తెలిపారు. గురువారం, శుక్రవారం హుండీల లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయం ఆరు కోట్ల నాలుగు లక్షల 53 వేల 636 రూపాయలు వచ్చింది.గట్టమ్మ తల్లి దగ్గర హుండీల ద్వారా వచ్చిన ఆదాయం 13 లక్షల 6 వేల 436 రూపాయలు.

# స్త్రీ నిధి..మహిళా సంఘాలకు ఉపాధి..

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**





ములుగు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో స్త్రీ నిధి, సెర్ప్ సిబ్బందికి సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్త్రీ నిధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎండి మాట్లాడుతూ స్త్రీ నిధి సంస్థ ఏర్పాటుకు గల కారణాలు దాని ఆవశ్యకత గురించి వివరించారు. జిల్లాలో ఉన్న ప్రతి సంఘ సభ్యురాలికి రుణాలు అందజేయాలని, బకాయిపడిన సంఘ సభ్యుల నుండి బకాయిల వసూలు చేయాలని, సంఘ సభ్యులు మైక్రో ఫైనాన్స్ సంస్థల బారిన పడకుండా చూడాలని చెప్పడం జరిగినది. అదేవిధంగా స్త్రీ నిధి నుండి ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 22 కోట్ల లక్ష్యంలో 12 కోట్లు రుణ వితరణ చేయడం జరిగినది, ఇంకా చేయవలసినది ఈనెల చివరిలోగా రుణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని, జిల్లా రికవరీ 90 శాతంకు తీసుకురావాలని కోరడం జరిగిందన్నారు.మేడారం జాతరలో భాగంగా ప్రత్యేక జీవన ఉపాధిలను గుర్తించి వారికి సరైన సమయంలో రుణ సౌకర్యం కల్పించి వారి ఆదాయ అభివృద్ధికి ప్రత్యేక రుణాలు అందజేసినందుకు సిబ్బంది అందరిని అభినందించడం జరిగినది. భవిష్యత్తులో మరిన్ని కొత్త జీవనోపాదులను గుర్తించి వారికి అవసరమాగు నిధులను సమకూర్చాలని స్త్రీ నిధి నుండి కూడా ప్రత్యేక రుణ సదుపాయాలను సమకూరుస్తామని ఈ సమావేశంలో చెప్పడం చెప్పారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపత్ రావు మాట్లాడుతూ... స్త్రీ నిధి సంస్థ ద్వారా ఇప్పటివరకు జిల్లాలో వివిధ జీవనోపాదులకు రుణాలు మంజూరు చేయడం జరిగినదని, బకాయి ఉన్న సంఘ సభ్యుల నుండి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి బకాయి లేకుండా పూర్తిస్థాయిలో రికవరీ అయ్యేలా చూడాలని,జిల్లా లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అదేవిధంగా అదనంగా ఇంకా రుణాలను మంజూరు చేస్తామని ప్రత్యేక జీవనోపాదులను గుర్తించి వాటికి రుణ సదుపాయాలను అందజేస్తామని ప్రస్తుత సంవత్సర లక్ష్యాలను ఫిబ్రవరి చివరినాటికి పూర్తి చేయాలని సమావేశంలో తెలిపారు.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ లక్ష్యాలు ఏవైతే ఉన్నాయో అన్నింటిని నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని హామీ ఇస్తూ సెర్ప్ స్త్రీ నిధి సిబ్బందినీ ఆదేశించారు. అడిషనల్ డిఆర్డిఓ గొట్టే శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా శ్రీనిధి ఎండి ఆదేశాలను కచ్చితంగా నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని సిబ్బంది అందరి సమన్వయంతో కావలసిన సమావేశాలు ఏర్పాటు చేసి లక్ష్యాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణభివృధి అధికారి గొట్టె శ్రీనివాస్, స్త్రీ నిధి జోనల్ మేనేజర్ రవికుమార్, ఆర్ ఎం అశోక్ , డిపిఎమ్స్ గడ్డం శ్రీనివాస్ , రాజు, దేవానంద్, ఏపీఎమ్స్ సీసీలు అందరూ హాజరయ్యారు.

## సీఎం పర్యటన భద్రతా ఏర్పాట్లలో ఎస్పి సుధీర్ రామనాథ్ కేకన్.

కొడవటంచ కార్యక్రమానికి పూర్తి బందోబస్త్ ఇంచార్జ్‌గా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్.

ముందస్తుగానే స్వయంగా భద్రతా చర్యలను చేపట్టిన ఎస్పి.





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపాలపల్లి పర్యటనలో భాగంగా కొడవటంచ గ్రామం, రేగొండ మండలం లక్ష్మీనరసింహ స్వామి ఆలయ సందర్శన సందర్భంగా ములుగు జిల్లా ఎస్పి సుధీర్ రామనాథ్ కేకన్ కి బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ముందస్తుగానే స్వయంగా వెళ్లి బందోబస్తు చర్యలను చేపట్టారు.ఆలయ ప్రాంగణం, హెలీప్యాడ్, ఎన్‌రూట్ మార్గాలు, బైక్ పేట్రోలింగ్, ఆలయ యాక్సెస్ కంట్రోల్, ఆలయ గెస్ట్ హౌస్, పార్కింగ్ ప్రాంతాలు తదితర కీలక ప్రాంతాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లపై స్థానిక అధికారులకు సూచించారు.ముఖ్యమంత్రి పర్యటన సురక్షితంగా, సజావుగా జరిగేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీస్ విభాగం అప్రమత్తంగా విధులు నిర్వహించేలా బందోబస్త్ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఘనపూర్ సి ఐ కరుణాకర్, ఎస్ ఐ రాజేష్ పాల్గొన్నారు.

## విజన్ స్కూలు విద్యార్థులు వ్యవసాయ క్షేత్ర సందర్శన

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:**



మండలం కేంద్రము లోని విజన్ పాఠశాల విద్యార్థులకు వ్యవసాయ క్షేత్ర విద్యా సందర్శించన వినూత్న కార్యక్రమం కు శుక్రవారం శ్రీకారం చుట్టింది. పాఠశాల కరస్పాండెంట్ వెంకట రామారావు బాహుబలేంద్రుని నేతృత్వంలో సమీపంలోని మొక్కజొన్న వ్యవసాయ క్షేత్రానికి విద్యార్థులనుతీసుకెళ్లారు. మొక్కజొన్న పంట నిర్మాణం, పంట సాగు విధానం, కర్షకులు,వ్యవసాయ కూలీలు పడే కష్టం గురించి ప్రత్యక్షంగా చూపించి వివరించారు. ఆహార ధాన్యాల విలువ, కర్షకుల ప్రాముఖ్యత, వ్యవసాయ రంగం మన జీవితానికి ఎంత ముఖ్యమో విద్యార్థులకు స్పష్టంగా అర్థం అయ్యే రీతిలో అవగాహన కల్పించారు.అనేక మంది విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయ రంగానికి చెందినవారేనని గుర్తుచేస్తూ, వారి కష్టానికి గౌరవం ఇవ్వడం, ఆహారాన్ని వృథా చేయకూడదనే భావనను విద్యార్థులలో నాటే ప్రయత్నం చేశారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం పాఠ్యాంశాలతో పాటు ప్రాయోగిక విద్యాకు ప్రాధాన్యం ఇవ్వాలి అని భోధన ఉపాధ్యాయులు తెలిపారు. ఆ తర్వాత మొక్కజొన్న రైతుని ఘనంగా సన్మానించడం జరిగింది

# మున్సిపల్ ఎన్నికల పారదర్శక నిర్వహణలో పి.ఓ, ఏ.పి.ఓల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



: జిల్లాలో జరగనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, తప్పిదాలు లేకుండా నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారులు (పి.ఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏ.పి.ఓ) కీలక పాత్ర పోషించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు.శుక్రవారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పి.ఓ, ఏ.పి.ఓల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తూ.చా తప్పకుండా పాటించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పూర్తి అవగాహనతో, బాధ్యతాయుతంగా



విధులు నిర్వహించాలని అన్నారు. ప్రిసైడింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని స్పష్టం చేశారు.పోలింగ్ సామగ్రి ఉదయం 8 గంటల వరకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లోనే ఉండాలని, పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ముందు బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, స్వస్టిక్ గుర్తులు, మున్సిపాలిటీలకు సంబంధించిన స్టాంపులు తదితర సామగ్రి అన్నీ సక్రమంగా ఉన్నాయా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు సులభంగా తెరుచుకుంటున్నాయా లేదా అన్నది ముందుగానే చెక్ చేయాలన్నారు.పోలింగ్ కేంద్రంలో ప్రతి ఓటరు తన ఓటును సక్రమంగా బ్యాలెట్ బాక్సులో వేస్తున్నాడా లేదా అన్నది పర్యవేక్షి ంచాలని తెలిపారు. పోలింగ్ రోజున సమయపాలన పాటించడంతో పాటు ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం పోలింగ్ సామగ్రిని జాగ్రత్తగా తీసుకుని సంబంధిత రిసెప్షన్ కౌంటర్లలో అప్పగించాలని పేర్కొన్నారు.ప్రతి పి.ఓ, ఏ.పి.ఓ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**



మండలంలోని మహాదేవపురం గ్రామంలోని అక్కన్న మాదన్న ఆలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా జరిగే బ్రహ్మోత్సవాల ఉత్సవ ఆహ్వాన పత్రిక, గోడపత్రికలను శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరిగే బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, నిఖిల్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, ఈఓ రుద్రం వెంకటేష్, శివారెడ్డి, ఉప సర్పంచ్ చెవుల బావని కరుణాకర్ రెడ్డి, వెంగల రాజశేఖర్ రెడ్డి, ఎలిమినేటి స్వామి రెడ్డి,కందాడి లక్ష్మా రెడ్డి, మునిగల జంగయ్య, దండెం రవీందర్, చెవుల పద్మ రెడ్డి, చెవుల సురేందర్ రెడ్డి, పచ్చి మట్ల బాల్ రాజు, మునిగాల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# కార్డు గుర్తింపుగా చూపించిఓటు హక్కు వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్**

**నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త ఫిబ్రవరి 6**

ఈ నెల 11న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, జిల్లాలోని మున్సిపాలిటీలకు జరిగనున్న మునిసిపల్ ఎన్నికల పోలింగ్ లో ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకొనేందుకు ఎన్నికల సంఘం అనుమతించిన 18 గుర్తింపు కార్డులలో ఏదో ఒక కార్డును గుర్తింపుగా చూయించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డ్,పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు,పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు తమ ఉద్యోగులకు జారీ చేసిన ఫోటో ఉన్న సర్వీస్ గుర్తింపు కార్డు, ప్రభుత్వ రంగ బ్యాంకులు /గిళీదివీతీ,దీదిదితీ, పోస్టాఫీస్ లు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్‌బుక్,పాన్ కార్డ్,జాతీయ జనాభా రిజిస్టర్ (విశిళి) పథకం కింద శిబి। జారీ చేసిన స్మార్ట్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డ్, కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్ , ఫోటో ఉన్న పెన్షన్ పత్రం,( మాజీ సైనికుడి పెన్షన్ పుస్తకం/పెన్షన్ చెల్లింపు ఆర్డర్, మాజీ సైనికుడి వితంతువు/ఆధారిత సర్టిఫికెట్, వృద్ధాప్య పెన్షన్ ఆర్డర్, ఫోటోతో కూడిన వితంతువు పెన్షన్ ఆర్డర్) శాసనసభ/శాసనమండలి సెక్రటేరియట్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు



జారీ చేసిన ఫోటో ఉన్న గుర్తింపు కార్డు, ఫోటోఉన్న రేషన్ కార్డు, ఫోటో ఉన్న సమర్థ అధికారం జారీ చేసిన శీది,శీగి,తీది సర్టిఫికెట్, ఫోటో ఉన్న స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు కార్డు, ఫొటో తో ఉన్న ఆయుధ లైసెన్సు, ఫోటోతో ఉన్న వైకల్య ధృవీకరణ పత్రం , లోక్ సభ / రాజ్య సభ సెక్రటేరియట్ పార్లమెంటు సభ్యులకు జారీ చేసిన ఫోటో ఉన్న గుర్తింపు కార్డు,ఫోటో ఉన్న పట్టదార్ పాస్‌బుక్ లలో ఏదో ఒక గుర్తింపు కార్డును పోలింగ్ కేంద్రం లో చూపించి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 06 ప్రభాతవార్త**



: మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారంభువనగిరి పట్టణంలో మున్సిపల్ ఇన్నికల ప్రచారంలో భాగంగా 24,25,26,28,29వ వార్డుల లో పర్యటించి కాంగ్రెస్ అభ్యర్థులు చల్ల గురువుల కృష్ణవేణి, బెండ స్వరూప లాలరాజ్, నరసింహ యాదవ్, సుదగాని సరిత రాజు, పోతంశెట్టి మంజుల లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, జిల్లా నాయకులు శివరాజ్ గౌడ్ నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

# ఎన్నికలు నిర్వహించేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 6**

మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని రాష్ట్ర డి ఐ జి మహేష్ భగవత్ లతో కలిసి హైదరాబాద్ నుండి మున్సిపల్ ఎన్నికల పై ఉమ్మడి నల్గొండ, నిజామాబాద్ జనరల్ అబ్జర్వర్లు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని మాట్లాడుతూ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆమె వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు పలు సూచనలను చేశారు. డి ఐ జి మహేష్ భగవత్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం, డబ్బు,ప్రలోబాలకు గురి చేసే సామాగ్రిని ఎప్పటికప్పుడు ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు నిరంతరం నిఘా ఉంచాలని, అలాగే అంతరరాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని, రౌడీ షీట్ నమోదైన వారిపై పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ షాడో టీమ్ నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఎన్నికల ఓట్ల లెక్కింపు, అనంతర ప్రక్రియలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూజిల్లా లోని నల్గొండ కార్పొరేషన్,6 మున్సిపాలిటీలఎన్నికలను 164 ప్రాంతాలలో నిర్వహించటం జరుగుతుందని , సమస్యత్మాకంగా గుర్తించిన ప్రాంతాలలో పటిష్టమైన బందోబస్త్ మధ్య ఎన్నికలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేశామని, 47 రూట్ మొబైల్స్ ఏర్పాటు చేశామని ఎక్కడా సమస్యలు తలేత్తకుండా ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో నిర్వహిస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధా రణ పరిశీలకులు రమేష్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి,ఈ సమావేశానికి హాజరయ్యారు.



# ఇందిరమ్మ రాజ్యంలోనే పరకాల అభివృద్ధి

**ఆత్మకూరు ప్రభాతవార్త ఫిబ్రవరి 6**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే పరకాల నియోజకవర్గంలో పేదల బతుకులు బాగుపడతాయని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి లేకపోయిందని విమర్శించారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కృషితో పరకాల పట్టణ అభివృద్ధికి 75 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పనులు, వీధిదీపాలు, పార్కుల అభివృద్ధి వంటి పనులు చేపట్టామని చెప్పారు.ఇందిరమ్మ రాజ్యంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని, ప్రజలు చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు